




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 24 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 179

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బహుళ పాడ్యమి తె.5.15, స్వాతి రా.11.53 వ్యర్జం లేదు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు, దుర్ముహూర్తం ఉ.11.34 నుంచి 12.24 వరకు



6లో

## దీదీకి ధైర్యం లేదు

- పౌరసత్వ సవరణ చట్టంలో జోక్యం చేసుకోలేదు
- సందేశ్‌ఖాలీ తరహా ఘటనలు పునరావృతం కానివ్వం
- టీఎంసీ సర్కారుపై కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా విమర్శలు




7లో

## ప్రజాసేవకే రాజకీయం చేయాలి

- జై శ్రీరామ్ అనే మాట ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది
- విశ్వకర్మలు మేధా సంపత్తికి త్యాగానికి మారుపేరు
- విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనంలో మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

### భారీ లాభాల్లో స్టాక్
## మార్కెట్‌లు



- భారీగా లాభపడ్డ టెలికాం సూచీ
- 90 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 32 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 4.27 శాతం పెరిగిన టెలికాం సూచీ

వివరాలు-5లో

### నాటి పాలనలో హనుమాన్ చాలీసా
# వినడం నేరమే

- కాంగ్రెస్ పాలనపై ప్రధాని మోడీ విసుర్లు
- 'రామనవమి' నాడు రాజస్థాన్‌లో తొలి శోభా యాత్ర జరపటంపై హర్షం
- హిందూ పండుగలను నిషేధించిన ఘనత హస్తం పార్టీది
- సురక్షిత దేశం, సురక్షిత ప్రభుత్వం ఎలా సాధ్యమో రాజస్థాన్‌కు తెలుసు
- ప్రజలను విడగొట్టే ప్రయత్నం జరుగుతోంది జాగ్రత్త
- టాంక్-సవాయ్ మథోపూర్‌లలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని

కాంగ్రెస్ హయాంలో 'హనుమాన్ చాలీసా' వినడం కూడా నేరంగా చూసేవారని, ఇందువల్ల రాజస్థాన్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఏడాది తొలిసారిగా 'రామనవమి' సందర్భంగా రాష్ట్రంలో శోభా యాత్ర ఊరేగింపు జరిగిందని చెప్పారు.



6లో

### మరోసారి కవిత జ్యుడీషియల్
## కస్టడీ పొడిగింపు

- ఒకసారి ఈడి అరెస్ట్ ఆ తర్వాత సిబిఐ
- పొడిగిస్తున్న జ్యుడీషియల్ కస్టడీ
- బయట బిజెపి నేతలు మాట్లాడేది ఈడి, సిబిఐలు ప్రశ్నిస్తున్నారని కవిత ఆరోపణ
- గతంలో ముందుగా ఈడి, ఆ తర్వాత మోడీ వస్తారని విమర్శలు
- ఎన్నికలవేళ ఇబ్బందులకు గురవుతున్న కల్వకుంట్ల కవిత కుటుంబం

ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి షాక్ తగిలింది. ఆమె జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ) మరో 14 రోజులు పొడిగించింది. మంగళవారంతో ఆమె కస్టడీ ముగియగా.. ఈడీ, సీబీఐ అధికారులు ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరుపరిచారు.



7లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అరుణమ్మా...నాకు
## శత్రువులు లేరు

- డీకే అరుణపై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి
- డీకే అరుణ శత్రువు చేతిలో చురకత్తయి పాలమూరు ప్రజల కడుపులో పొడుస్తున్నారు
- మేమూ హిందువులమే... దేవుడు గుడిలో ఉండాలి
- భక్తి గుండెల్లో ఉండాలన్న ముఖ్యమంత్రి



7లో

ఉమ్మడి పాలమూరు జిల్లాలో తనకు శత్రువులు ప్రత్యర్థులు ఎవరూ లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. మన దెబ్బకు కేసీఆర్ ఫామ్హౌస్లో పడుకోకుండా ప్రజల్లోకి వెళుతున్నారన్నారు.

### మీ చేతిలో ఉన్న ఫోనే
## మీ ఆయుధం




3లో

- వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో సీఎం జగన్
- విశాఖ ఆనందపురంలో వైసీపీ సోషల్ మీడియా సమావేశం
- సోషల్ మీడియా కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానన్న జగన్
- పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపు

### సైకో జగన్‌ను తరిమికొడితేనే
## రాష్ట్రాభివృద్ధి సాధ్యం

- చట్టసభల్లో త్వరలో మగవారితో సమానంగా మహిళలకు ప్రాతినిధ్యం
- డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకూ వడ్డీలేని రుణాలు
- ఆడబిడ్డలను సంపన్నులను చేసే బాధ్యత తీసుకుంటాం
- గజపతినగరం ఆడబిడ్డలతో ముఖాముఖిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అధికారంలోకి రాగానే నా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ రూ. 10 లక్షల వర్తింపజేస్తామని హామీ ఇస్తున్నానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు. మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యమైంది.



2లో

## అంతా ఇంతే!



ప్రచారం కోసం ఆయన్నే అప్పు అడుగుదాం సార్

### మంగళగిరి చేనేత
## గత వైభవానికి కృషి

- రెట్టించిన ఉత్సాహంతో మంగళగిరిని అభివృద్ధి చేస్తా
- దక్షిణ భారతదేశంలో అతిపెద్ద గోల్డ్ సెజ్ ఏర్పాటుచేస్తా
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్




3లో

మంగళగిరిలో చేనేత మగ్గాలను అప్ గ్రేడ్ చేసి, ప్రస్తుతం వెయ్యిలోపు ఉన్న మగ్గాలను 5వేలకు చేర్చుతామని, మంగళగిరి చేనేతకు గతవైభవం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో యువనేత సమావేశమయ్యారు.

### రేవంత్ రెడ్డికి నాపై
## ఆ కక్ష ఉంది

- 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మాతో టచ్‌లో ఉన్నారు
- ఓటుకు నోటు కేసు తప్ప రేవంత్ రెడ్డికి తనపై కక్ష ఏమి ఉంటుందన్న గులాబీ నేత
- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా



3లో

ఓటుకు నోటు కేసు తప్ప తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంకా కక్ష ఏమి ఉంటుందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. 2015లో ఓటుకు నోటు కేసు ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఆయన కుట్ర చేశారని ఆరోపించారు.

### పిఠాపురంలో
## జన గర్జన

- విజయోస్తు.. అంటూ దీవించిన పిఠాపురం ప్రజలు
- సమధికోత్సాహంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం
- జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు
- అంగరంగ వైభవంగా సాగిన పవన్ కళ్యాణ్ నామినేషన్ ఊరేగింపు

హనుమజ్జయంతి రోజున ఇష్ట దైవం ఆశీస్సులతో నామినేషన్ వేసేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు కోలాహలం నడుమ ర్యాలీగా వెళ్లారు.



3లో



# మెడికల్ సీట్లను కూడా అమ్ముకున్న ముఖ్యమంత్రి జగన్ : నారా లోకేష్

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మెడికల్ సీట్లను కూడా వదల్లేదు, కేటగిరిల వారీగా విభజించి పేద విద్యార్థులకు వైద్యవిద్యను దూరం చేసి సీట్లు అమ్ముకున్నారని యువనేత నారా లోకేష్ దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ జగన్ తీసుకొచ్చిన మెడికల్ సీట్లు అమ్ముకునే విధానానికి స్వస్తిపలికి, ప్రతిభకలిగిన పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందుబాటులోకి తెస్తాం. జగన్ అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చేశారు. ఆరోగ్యశ్రీ కింద రూ.1200 కోట్ల బకాయిలు పెట్టడంతో ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎక్కడా ఈ పథకం కింద వైద్యం అందించడం లేదు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరోగ్యశ్రీని ప్రక్షాళన చేసి పేదలకు మెరుగైన వైద్యం అందజేస్తాం. రాష్ట్రంలో మరోసారి జగన్ కు అధికారమిస్తే అంధకారం రాజ్యమేలుతుంది. ఏడాదికి రెండుమూడు సార్లు విద్యుత్ ఛార్జీలతో బాదేస్తారు. గత అయిదేళ్లలో 9సార్లు ఛార్జీలు పెంచినా ఎడాపెడా కరెంటు కోతలే. నిరంతర విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో చంద్రబాబు నాయుడు సోలార్ పవర్ సంస్థలతో యూనిట్ 2.45 కి ఒప్పందం కుదుర్చుకుంటే వాటిని రద్దుచేసిన జగన్ ఓపెన్ మార్కెట్ లో రూ.10కి కొనుగోలు చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులపై మోయలేని భారం పడుతోంది. గతంలో వందల్లో వచ్చే కరెంటు బిల్లు ఇప్పుడు వేలల్లో వస్తోంది. పొరుగున ఉన్న హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు నగరాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి, ఏపిలో జగన్ విధ్వంసక విధానాల కారణంగా రాష్ట్రం 30ఏళ్లు వెనకబడిపోయింది. దేశచరిత్రలో అభివృద్ధిని అడ్డుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మాత్రమే. వైసిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయి. దళితులకు గత ప్రభుత్వం అమలుచేసిన 27సంక్షేమ పథకాలను జగన్ రద్దుచేశారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన ఎస్సీ సంక్షేమ పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం.

# సైకో జగన్‌ను తరిమికొడితేనే
# రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**● చట్టసభల్లో త్వరలో మగవారితో సమానంగా మహిళలకు ప్రాతినిథ్యం ● డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకూ వడ్డీలేని రుణాలు ● గుక్కెడు నీళ్లివ్వడం చేతకాని సీఎం..గంజాయి, మద్యాన్ని డోర్ డెలివరీ చేస్తున్నాడు ● ఆడబిడ్డలను సంపన్నులను చేసే బాధ్యత తీసుకుంటాం ● సంపద సృష్టి టీడీపీకే సాధ్యం..పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం ● గజపతినగరం ఆడబిడ్డలతో ముఖాముఖిలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు**



గజపతినగరం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : అధికారంలోకి రాగానే నా డ్వాక్రా అక్కచెల్లెమ్మలకు సున్నా వడ్డీ రూ. 10 లక్షల వర్తింపజేస్తామని హామీ ఇస్తున్నానని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. ఆడబిడ్డలకు తెలుగుదేశం పార్టీ పుట్టిల్లు. మహిళా సాధికారత టీడీపీతోనే సాధ్యమైంది. ఈ గజపతినగరంలో నా ఆడపడుచుల హుషారు చూస్తుంటే సంతోషంగా ఉంది. మగవారితో ఏ విషయంలోనూ మహిళలు తక్కువకాదు. గజపతినగరం ఎమ్మెల్యే అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్, ఎంపీ అభ్యర్థి కలిశెట్టి అప్పలనాయుడుని భారీ మెజారిటీతో గెలిపించండి. మోసగాళ్లు రకరకాల మాయమాటలు చెబుతారు. మరోసారి నమ్మి మోసపోవద్దు. ఆడబిడ్డలకు పుట్టిల్లు తెలుగుదేశం పార్టీ. 1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. కానీ నేడు జగన్ రెడ్డి చెల్లికి ఆస్తిలో హక్కు ఇవ్వకుండా అప్పు ఇచ్చాడు. మహిళలు చదువుకొని ఉన్నతస్థానాల్లో ఉండాలని అన్న ఎన్టీఆర్ మహిళా వర్సిటీ స్థాపించారు. ఇంట్లో ఉండే ఆడవారిని రాజకీయాల్లోకి తెచ్చారు. మహిళలు చదువుకోవాలని నేను ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల , ప్రతి 3 కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కిలోమీటర్లకు ఒక హైస్కూలు, ప్రతి మండలానికీ జూనియర్ కళాశాల, ప్రతి డివిజన్ కో ఇంజనీరింగ్ కాలేజ్, ప్రతి జిలాకో మెడికల్ కాలేజీతో పాటు వందలాది ఇంజనీరింగ్ కాలేజీలు తీసుకొచ్చాను. మహిళలకు విద్యారంగం, స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్లు ఇచ్చాం. ఒకప్పుడు ఆడపిల్లలు కట్నాలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆడపిల్లలకు రివర్స్ లో కట్నాలు ఇస్తున్నారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని డ్వాక్రా వ్యవస్థ తెచ్చాను. మనం అధికారంలోకి రాగానే డ్వాక్రాను బలోపేతం చేసి అక్కచెల్లెమ్మలను లక్షాధికారులను చేస్తాను. 1997లో బాలికా శిశు సంరక్షణ పథకం తెచ్చి పుట్టిన ఆడబిడ్డ పేరున రూ. 5 వేలు డిపాజిట్ చేశాం. ఆ చిన్నారి పెద్దయ్యాక ఆ డబ్బు ఇచ్చి ఆదుకున్నాం. 8,9,10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లిచ్చాం. మహిళల పేరు మీదనే ఇళ్ల పట్టాలు, రైతుబజార్లు, ఇసుక ర్యాంపుల నిర్వహణ అప్పగించాం. మహిళా స్పీకర్ గా ప్రతిభా భారతిని నియమించాం. రూ. 8,500 కోట్ల డ్వాక్రా రుణమాఫీ చేశాం. రూ. 10,000 కోట్లు పసువు కుంకుమ కింద ఇచ్చాం. నా అక్కచెల్లెమ్మలకు సమాన న్యాయం చేయాలని పదివేలు ఇచ్చాం. కానీ జగన్ రెడ్డి మాయమాటలు నమ్మి డ్వాక్రా మహిళలు ఐస్ అయ్యారు. ఈసారి తప్పు జరగనివ్వొద్దు. ఈ ఐదేళ్లలో మీ ఆదాయం పెరగలేదు. రూ. 10 ఇచ్చి రూ. 100 దోచేస్తున్నాడు. నేను మీ ఆదాయంతో పాటు జీవన ప్రమాణాలు పెంచాను. వడ్డీ లేని రుణాలు ఇచ్చాను. కానీ నేడు ఆ రుణాలు ఇస్తున్నారా? భవిష్యత్ లో రూ. 10 లక్షల వరకూ వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇస్తున్నారు. మరోవైపు మహిళలకు దీపం పథకం కింద 65 లక్షల గ్యాస్ కలెక్షన్లు ఇచ్చాం. మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, ఉచితంగా శానిటరీ న్యాప్కిన్లు అందజేశాం. అన్న అమృాఎత హస్తం కింద గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం ఇచ్చాం. నవజాత శిశువులకు బేబీ కిట్లు, తల్లీ బిడ్డా ఎక్స్ ప్రెస్ , బాలామృాఎతం అందించాం. సామాహిక శ్రీమంతాలు చేశాం. పెళ్లికానుకలు ఇచ్చాం. శాశ్వతంగా మీకు రుణపడి ఉండాలని తల్లికి వందనం పెట్టాం. మేము మహిళాభ్యున్నతికి అమలు చేసిన 22 పథకాలను జగన్ రెడ్డి కక్షపూరితంగా రద్దు చేశాడు. చట్టసభల్లో పురుషులతో సమానంగా మహిళలతో ప్రాతినిధ్యం వహించే రోజులొస్తాయన్నారు.



**సైకో సీఎంతో అన్నీ కష్టాలే**

జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక అన్ని రేట్లు పెరిగిపోయాయి. మద్యంతో మహిళల మాంగల్యాలు తెంచాడు. ధరల పెంపుతో పేద, మధ్యతరగతిని రోడ్డున పడేశాడు. ఈ ఐదేళ్లలో ఒక్కరికి ఉద్యోగం లేదు. జాబ్ క్యాలెండర్ లేదు. డీఎస్సీ లేదు. ఈ సైకో వల్ల రాష్ట్రానికి ఏం ప్రయోజనం? జే బ్రాండ్స్ లిక్కర్, గంజాయి వల్ల యువత భవిష్యత్ ప్రశ్నార్థకమవుతోంది. గంజాయి తీసుకున్న వాడికి భార్య, తల్లికి కూడా తేడా తెలీదు. ఈ ఐదేళ్లలో మహిళలపై దాడులు పెరిగాయి. 80 శాతం మహిళలు అదృాఎశ్యమయ్యారు. లైంగిక వేధింపులు 35 శాతం , దాడులు 32 శాతం పెరిగాయి. భవిష్యత్ లో బాదుడు లేని సంక్షేమం ఇస్తాం. ఆదాయం పెంచుతాం. గజపతి నగరంలో వ్యవసాయ రంగాన్ని ఆదుకుంటాం. పరిశ్రమలు తెచ్చి మీ పిల్లలకు ఉద్యోగాలు ఇస్తాం. సంక్షేమం, అభివృాఎద్ధిని సైకో రెడ్డి విస్మరించడం వల్ల రాష్ట్రం భ్రష్టుపట్టి పోయిందన్నారు.

**మహాశక్తి...మహిళా శక్తి**

మహిళలను ఆదుకునేందుకే సూపర్ సిక్స్ తెచ్చాం. భవిష్యత్ కు గ్యారంటీ పేరుతో మహాశక్తి పథకానికి రూపకల్పన చేశాం. తల్లికి వందనం, ఆడబిడ్డ నిధి, 3 గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక చేయూత అందించబోతున్నాం. అమ్మఒడి పేరుతో జగన్ రెడ్డిలా మోసం చేయడం మనకు అలవాటు లేదు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరినీ చదివించాలని తద్వారా వారి జీవితాలు బాగుపడతాయని నేను ఆలోచించాను. ఆడపిల్లల రక్షణకు నేనే డ్రైవర్ గా ఉండి నడిపిస్తా. ఆడబిడ్డలు తయారు చేసి వస్తువులను డ్వాక్రా బజార్లు పెట్టి దేశ విదేశాల్లో అమ్మించాం. ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తాం. వచ్చే ఐదేళ్లలో అన్ని గ్రామాలు, ఇళ్లకు నీటి ఎద్దడి లేకుండా చేస్తాం. కేంద్రం ఇస్తానన్నా జలజీవన మిషన్ సద్వినియోగం చేసుకోవడంలేదు. నీరివ్వలేని ముఖ్యమంత్రి మద్యం మాత్రం డోర్ డెలివరీ చేస్తున్నాడు. నా చిన్నప్పుడు మా ఊరిలో కరెంటు కూడా ఉండేదికాదు. ఆ ఇబ్బందులు కళ్లారా చూశాను కాబట్టి విద్యుత్ సంస్కరణలు తెచ్చి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తయారుచేశాను. నా ధ్యేయం పేదరికం లేని సమాజం అన్నారు.

**సంపద పంచి పేదల జీవితాల్లో వెలుగులు తెస్తా**

సంస్కరణల ద్వారా సంపద సృాఎష్టి టీడీపీకే సాధ్యం. పెంచిన ఆదాయం పేదలకు పంచి వారి జీవితాల్లో వెలుగులు తెస్తాను. నన్ను 40 ఏళ్లు గౌరవించారు. తెలుగుజాతిలో నాకిచ్చిన గౌరవం ఎవ్వరికీ ఇవ్వలేదు. ఈ సైకో రెడ్డి అందర్నీ ఇబ్బందులు పెడుతున్నాడు. నా శేష జీవితం ప్రజాసేవకే. రేయింబవళ్లు కష్టపడి పేదలను ఆదుకుంటాను. అమరావతి మొదలుపెట్టా . పోలవరం 72 శాతం పూర్తిచేశాను. రూ. 16 లక్షల కోట్ల ఎంవోయూలు చేసుకున్నాం. అధికారంలోకి రాగానే గజపతినగరం స్థానిక సమస్యలను పరిష్కరిస్తాం. మగవారితో పోలిస్తే మహిళలు చాలా తెలివైన వారు. మీ సెల్ ఫోన్లో ఇంటి ఖర్చులు ఎంతవుతున్నాయో చూసుకోండి. మన ప్రభుత్వంలో ఎలా ఉంది. ..సైకో రెడ్డి ప్రభుత్వంలో ఎలా ఉందో చెక్ చేసుకోండి. సైకో ఇచ్చింది ఎంత ...బొక్కింది ఎంతో చూడండి. సైకో రెడ్డి మళ్లీ వస్తే రాష్ట్రంలో నుంచి పారిపోవాల్సిందే. భూ హక్కు చట్టం కింద మన ఆస్తులు కొట్టేసేందుకు స్కెచ్ వేశాడు. పట్టాదారు పాస్ బుక్ మీద జగన్ రెడ్డి పేరు వేయడమేంటి? మీ భూమి మీద సైకో పెత్తనమేంటి? సర్వే రాళ్లపై జగన్ రెడ్డి ఫోటోలు తీసేయండి. రాబోయేది ఎన్డీఏ ప్రభుత్వమే అని చంద్రబాబు నాయుడు అన్నారు.

## జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన నాయకులు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : విశాఖపట్నం జిల్లా ఎండాడ ఎం వీ వీ సిటీ నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్ రెడ్డి 21వ రోజు బస్సుయాత్ర మంగళవారం ప్రారంభమైంది. ఎండాడ ఎంవీవీ సిటీ నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమక్షంలో భారతీయజనతాపార్టీ, టీడీపీ, జనసేన నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో పలువురు కీలక నేతలు చేరారు. భారతీయ జనతాపార్టీ గాజువాక నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, 65వ వార్డు అధ్యక్షుడు వి ఎస్ ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు కర్రి గోవింద్, కార్యదర్శి గొల్లపల్లి గోవింద్, వర్రపసాదరెడ్డి, సంపత్ కుమార్ పార్టీ లో చేరారు. అలాగే టీడీపీ నుంచి యువజన విభాగం నేత ఏఎన్ఆర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైయస్సార్సీపీలో చేరిన నేతలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు.

## వైసిపికి పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుడ్ బై



మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఉదయగిరి అసెంబ్లీ నియోజక వర్గంలో వైసిపికి భారీ షాక్ తగిలింది. రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మంగళవారం తన పదవికి, వైసిపికి రాజీనామా చేశారు. వెనువెంటనే మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ లో ఎన్నికల ప్రచారంలో ఉన్న యువనేత లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ పసుపుకండువా కప్పి చిరంజీవిరెడ్డి, ఆయన అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానాలు నచ్చక తాను తన పదవికి రాజీనామా చేసినట్లు చిరంజీవిరెడ్డి చెప్పారు. చంద్రబాబు నేతృాఎత్వంలో రాష్ట్ర భవిష్యత్తు బాగుండటమేగాక పోలీసుల సంక్షేమానికి కృాఎషిచేస్తారని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు. నారా లోకేష్ మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చాక పోలీసు సోదరులు కూడా అన్నివిధాలా నష్టపోయారని తెలిపారు. కొందరు ఉన్నతస్థాయి పోలీసు అధికారులు మాత్రం తమ వ్యక్తిగత స్వార్థం కోసం వ్యవస్థను పణంగా పెట్టి జగన్ కు కొమ్ముకాస్తున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వారికి రావాల్సిన బకాయిలన్నీ చెల్లిస్తామని అన్నారు. ఖాళీగా ఉన్న కానిస్టేబుల్ పోస్టులను భర్తీచేసి పోలీసులపై పనిభారం తగ్గిస్తామని తెలిపారు.

## నేడు అన్ని పాలిటెక్నిక్‌లలో
## పాలిసెట్ గ్రాండ్ టెస్టు నిర్వహణ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ లలో ప్రవేశం కోసం నిర్వహించే పాలిసెట్ – 2024 సన్నాహక, సన్నద్ధత కార్యక్రమంలో భాగంగా పాలిసెట్ గ్రాండ్ టెస్టును ఏప్రిల్ 24వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు సాంకేతికి విద్యా శాఖ కమీషనర్, సాంకేతిక విద్య , శిక్షణా మండలి ఛైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. తొలుత ఈ పరీక్షను గురువారం నిర్వహించాలని భావించినా, ఎపిఆర్ జెసి ప్రవేశ పరీక్ష నేపథ్యంలో విద్యార్థుల నుండి వచ్చిన వినతుల మేరకు ఒకరోజు ముందుగా నిర్వహిస్తున్నామన్నారు. పాలిసెట్ ప్రవేశ పరీక్ష కోసం సాంకేతిక విద్యా శాఖ ఏప్రిల్ 1వ తేదీ నుండి అందించిన ఉచిత శిక్షణకు ముగింపుగా, ప్రవేశ పరీక్షపై పూర్తి అవగాహన కల్పించేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలో ప్రైవేటు పాలిటెక్నిక్స్‌లలో 7273, ప్రభుత్వ 12513 మంది విద్యార్థులు శిక్షణ పొందారన్నారు. వీరందరికీ అయా కేంద్రాలలోనే ఈ పరీక్ష నిర్వహిస్తారన్నారు. పాలిసెట్ గ్రాండ్ టెస్టుకు ఎటువంటి ప్రవేశ రుసుము లేదని, పాలిటెక్నిక్ లో చేరాలనుకునే ఏ విద్యార్థి అయినా ఈ సదావకశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా సమీప పరీక్షా కేంద్రాల వద్దకు నేరుగా వెళ్లి పరీక్షకు హాజరు కావచ్చని నాగరాణి స్పష్టం చేసారు. ఏప్రిల్ 27న యధావిధిగా పాలిసెట్ 2024 నిర్వహిస్తామన్నారు. పదవ తరగతి తర్వాత ఉజ్వల భవిష్యత్తు, పిన్న వయస్సులోనే ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఉత్తమమైన మార్గం పాలిటెక్నిక్ విద్య మాత్రమేనని సాంకేతికి విద్యా శాఖ కమీషనర్ చదలవాడ నాగరాణి అన్నారు. పాలిటెక్నిక్ విద్య పూర్తి అయిన వెంటనే సత్వర ఉపాధి అవకాశములను కల్పించేందుకు వివిధ పరిశ్రమలతో ఒప్పదములు చేసుకున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాలిటెక్నిక్ లేబరేటరీలను ఆధునీకరించి, వసతి కల్పనను సైతం మెరుగుపరచామని నాగరాణి వివరించారు. ఎన్ బిఎ గుర్తింపు పొందిన 36 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో ఈ విద్యా సంవత్సరము నుండి విద్యార్థులకు మరింత మెరుగైన విద్యనందిచుటకు సాంకేతిక విద్యా శాఖ సంసిద్ధంగా ఉందన్నారు.

# వచ్చే నెల 1న ఇంటి వద్దనే పించన్ ఇవ్వాలి

**● వాలంటీర్లు పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు ● సర్వే పల్లిలో దొరికిన 4500 మద్యం సీసాల ఘటనపై విచారణ జరిపి లిక్కర్ డాన్ కాకాణి గోవర్ధన్ రెడ్డిని అరెస్ట్ చేయాలి ● ఈసీకి వర్ల రామయ్య ఫిర్యాదు**

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : వచ్చే నెల ఒకటవ తేదీనే ఇంటి వద్దకే వృాఎద్దులు, వికలాంగులు, వితంతువులకు ఫించన్ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఈసీని కోరారు. వెలగపూడిలోని సచివాలయంలో ఈసీ ముకేశ్ కుమార్ మీనాను కలిసి పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్లను సంక్షేమ పథకాల అమలు బాధ్యత నుంచి తప్పించిందన్న వంకతో ఫించన్లు ఇంటివద్దకే అందించకుండా వైసీపీ ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించింది. ఫించన్లు సకాలనికి ఇవ్వకుండా వృాఎద్దులను ఎండకు తిప్పి ఇబ్బందులకు గురి చేసి 31 మంది వృాఎద్దుల్ని పొట్టన పెట్టుకున్న దుర్మార్గపు ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం. వచ్చే నెల ఇలాంటి ఘటనలు పునరావృాఎతం కాకుండా 1 తీదీనే ఇంటి వద్దకే ఫించన్లు అందించేలా చర్యలు చేపట్టాలని ఈసీని కోరాం. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ అంశంపై ఛీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాస్తాం. ఇప్పటికే మా నాయకుడు చంద్రబాబు నాయుడు చీఫ్ ఎలక్షన్ కమిషన్ కి లేఖ రాశారని వర్ల రామయ్య తెలిపారు.
వైసీపీకి చెందిన రామాల మన్విత్ కృాఎష్ణారెడ్డి అనే వ్యక్తి టీడీపీ లోగో, చంద్రబాబు ఫోటోలు పెట్టుకుని టీడీపీకి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాడు. టీడీపీ అధికారంలోకి వస్తే ఎస్సీలు, మైనార్టీల సంగతి చూస్తామంటూ టీడీపీపై ఆ వర్గాల్లో ద్వేషం పెంచేలా ప్రచారం చేస్తున్నాడు. ఇతనిపై గతంలో సీఐడీ అడిషనల్ డీజీపీకి ఫిర్యాదు చేసినా ఇంతవరకు అరెస్ట్ చేయలేదు. ఇతినిని వెంటనే అరెస్ట్ చేసి చర్యలు తీసుకోవాలని కోరాం. జగన్ దొంగదారిన, దొడ్డిదారిన అధికారం నిలబెట్టుకోవాలన్న ప్రయత్నం చేస్తున్నారు. వైసీపీ నేతలు వాలంటీర్ల చేత బలవంతంగా రాజీనామాలు చేయించి ప్రచారానికి, పోలింగ్ ఏజెంట్లుగా కూర్చోబెట్టాలని కుట్ర పన్నారు. రాజీనామాలు చేసిన వాలంటీర్లు ఎలక్షన్ ఏజెంట్లుగా కూర్చోవడానికి వీల్లేదు, వారు ఓటర్లను ప్రభావితం చేస్తారని ఆధారాలతో సహా ఈసీకి ఫిర్యాదు చేశాం. పోస్టల్ బ్యాలెట్ పై ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరాం.
నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి మంత్రి కాకాణి గోవర్ధర్ రెడ్డి స్నేహితుని చేపల చెరువు దగ్గర 4,500 మద్యం సీసాలు పోలీసులకు దొరికాయి. దీనిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి కాకాణిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని కోరాం. వైసీపీ అధినేత జగన్ దగ్గర నుంచి ఆ పార్టీ నేతలంతా ఏదొక నేరాలు చేసి కేసుల్లో ఇరుక్కున్నారు. ఇలాంటి నేరస్తులు రాష్ట్ర ప్రజలకు అవసరమా? వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా ఎన్డీయే కూటమిని గెలిపేంచేందుకు సిద్ధంగా ఉన్నారు.



దొడ్డిదారిన అధికారంలోకి రావాలన్న ముఖ్యమంత్రి జగన్ దింపుడు కళ్లెం ఆశలు కట్టిపెట్టి న్యాయబద్ధంగా, ధర్మబద్ధంగా ఎన్నికలు ఎదుర్కోవాలని వర్ల రామయ్య అన్నారు. ఈసీని కలిసిన వారిలో తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, బీజేపీ నేత ఆర్డీ విల్సన్, జనసేన నేత శివశంకర్, టీడీపీ నేత మన్నవ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌ను వైజాగ్ పిచ్చాసుపత్రిలో చేర్పించాలి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : జనసేన అధినేత పవన్ కల్యాణ్ మానసిక స్థితి సరిగా లేదని భీమవరం వైసీపీ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. పవన్ కు నిలకడ లేదని చెప్పారు. తక్షణమే ఆయనను వైజాగ్ పిచ్చాసుపత్రిలో చేర్పించాలని అన్నారు. సినీ గ్లామర్ తో కార్లను మార్చినట్టు... భార్యలను పవన్ మారుస్తున్నారని విమర్శించారు. హిందూ వివాహ వ్యవస్థను భ్రష్టు పట్టించేలా పవన్ మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. ఏపీకి ప్రధాని మోదీ పాచిపోయిన లడ్డూలను ఇచ్చారని విమర్శించిన పవన్... ఇప్పుడు బీజేపీతో కలిసిపోయారని విమర్శించారు. కాపు నేత వంగవీటి రంగాను హత్య చేయించిన గూండాలతో జతకట్టిన పవన్... భీమవరంలో గూండాలు, రౌడీలు, బాంబుల గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. రెచ్చిపోతూ మాట్లాడుతున్న పవన్ ను చూస్తే ఎవరు రౌడీనో అర్థమవుతుందని అన్నారు. పవన్ గురించి అందరికీ తెలుసు కాబట్టే గత ఎన్నికల్లో భీమవరంలో చిత్తుగా ఓడించారని చెప్పారు. ఎమ్మెల్యేగా భీమవరంలో తాను ఎన్నో అభివృాఎద్ధి పనులు చేయించానని తెలిపారు.

## ఏపీలో ఇద్దరు కీలక ఐపీఎస్ అధికారులను
## బదిలీ చేసిన ఎన్నికల సంఘం



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో, కేంద్ర ఎన్నికల సంఘం కట్టుదిట్టంగా వ్యవహరిస్తోంది. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను బదిలీ చేసింది. తాజాగా, ఇద్దరు సీనియర్ ఐపీఎస్ లను బదిలీ చేసింది. రాష్ట్ర ఇంటెలిజెన్స్ డీజీ పీఎస్సార్ ఆంజనేయులు, విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటాలను బదిలీ చేస్తూ ఇవాళ ఆదేశాలు జారీ చేసింది. ఆ ఇద్దరు ఐపీఎస్ లకు ఎన్నికల విధులతో సంబంధంలేని బాధ్యతలు అప్పగించాలని, వారి స్థానంలో కొత్తవారిని నియమించాలంటూ ఈసీ తన ఆదేశాల్లో ఏపీ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి ఇటీవల ఈసీకి రాసిన లేఖలో రాష్ట్రంలోని పలువురు ఐపీఎస్ అధికారుల తీరును వివరించినట్టు తెలుస్తోంది.

## జగన్ బస్సు యాత్ర ఒక చరిత్ర

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ ముఖ్యమంత్రి జగన్ చేపట్టిన మేమంతా సిద్ధం బస్సు యాత్రకు వైసీపీ శ్రేణులు, అభిమానులు చూపిస్తున్న ఆదరణపై వైసీపీ ఎమ్మెల్సీ తలశిల రఘురాం స్పందించారు. ఈ అంశంపై నేడు ఆయన మాట్లాడుతూ... ఇప్పటి వరకు బస్సు యాత్ర 2100 కిలోమీటర్ల మేర కొనసాగిందని చెప్పారు. జగన్ పై హత్యాయత్నం జరిగినా వెనక్కి తగ్గలేదని అన్నారు. ప్రజల్లో జగన్ గ్రాఫ్ ఎంత పెరిగిందో బస్సు యాత్ర ద్వారా అర్థమవుతోందని, జగన్ బస్సు యాత్ర దేశంలోనే ఒక చరిత్ర అని ఆయన చెప్పారు. ఇదే సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబుపై రఘురాం విమర్శలు గుప్పించారు. పగటి పూట కూడా సభలు పెట్టలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారని ఎద్దేవా చేశారు. జనం రాక చంద్రబాబు బస్సులో గంటల సేపు కూర్చుంటున్నారని అన్నారు. విజయవాడ, విశాఖ రోడ్ షోలతో జగన్ ప్రభంజనం ఎలా ఉండబోతోందో అర్థమయిందని చెప్పారు. జలుబు, దగ్గు వచ్చినా హైదరాబాద్ కు వెళ్లిపోయే పవన్ కల్యాణ్ కు జగన్ ను విమర్శించేంత అర్హత లేదని ఆయన అన్నారు. మరో రెండు రోజుల్లో ఎన్నికల ప్రచార సభల షెడ్యూల్ ను ఖరారు చేస్తామని... బస్సు యాత్ర కంటే వినూత్నంగా ప్రచార సభలు ఉంటాయని చెప్పారు.

## జగన్ స్వప్రయోజనాల కోసం బడుగు బలహీన వర్గాల
# ప్రజల భవిష్యత్తు తాకట్టు పెట్టాడు

**● 54,55వ డివిజన్ ఆత్మీయ సమావేశం ● పశ్చిమ నియోజకవర్గంలో వైసిపికి షాక్ ● టిడిపిలో చేరిన కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్ ● టిడిపి ఎంపి అభ్యర్థి కేశినేని శివనాథ్**

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : నా ఎస్సీ, నా ఎస్టీ, నా మైనార్టీ బిడ్డలంటూ ఆ సామాజిక వర్గాలకే జగన్ తీవ్ర అన్యాయం చేశాడు. చంద్రబాబు పాలనలో ఏనాడు బడుగు బలహీన వర్గాలపై దాడులు జరగలేదు. కేవలం తన స్వప్రయోజనాల కోసం దళిత,మైనార్టీ భవిష్యత్తును తాకట్టు పెట్టాడని బిజెపి, జనసేన బలపరిచిన టిడిపి విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ అన్నారు. పశ్చిమ నియోజకవర్గం వించిపేట లో 54వ, 55వ డివిజన్ ఆత్మీయ సమావేశం జరిగింది. ముందుగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఈ రెండు డివిజన్స్ కి చెందిన వైసిపి అభిమానులు కర్రిబాబు అండ్ శంకర్ ఫ్రెండ్ సర్కిల్ భారీ సంఖ్యలో కేశినేని శివనాథ్ సమక్షంలో టిడిపి చేరారు. వీరందరికీ శివనాథ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజల్లో మార్పు మొదలైంది. అందరూ రాష్ట్రంలో ఎన్డీయే గవర్నమెంట్ రావాలనుకుంటున్నారు. అందుకే టిడిపిలోకి చేరికల జోరు





పెరిగిందన్నారు. తనకి విజయవాడ నగరంలోనే అతి ప్రాచీనమైన నైజంగేట్ దగ్గర ఘన స్వాగతం ఏర్పాటు చేసిన తిరుమల్లేష్ ను శివనాథ్ అభినందించారు. చంద్ర బాబు నాయుడు మహిళ పక్షపాతి అని తెలిపారు. కార్పొరేషన్స్ నిర్వీర్యం చేశాడని, సబ్ ప్లాన్ నిధుల్ని పక్కదారి పట్టించాడని మండిపడ్డారు. పార్టీలోకి చేరిన యువకులు ఎన్డీయే అభ్యర్థులు గెలుపుకు కృాఎషి చేయాలని సూచించారు. బిజెపి పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి సుజనా చౌదరికి కమలం గుర్తు పై, ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 54వ డివిజన్ పార్టీప్రెసిడెంట్ సలీం, ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ తాజుద్దీన్, 55వ డివిజన్ ప్రెసిడెంట్ జహీద్, రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, రాష్ట్ర తెలుగు మహిళ సంఘం ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, తెలుగుదేశం నాయకులు ఎమ్.ఎస్.బేగ్,కేశినేని శ్రీదేవి, రమణ, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సొలంకి రాజుతో పాటు టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సీఎంగా ప్రభుత్వం ఏర్పడితేనే
## ఏపీకి భవిష్యత్తు : దేవినేని ఉమ



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో టీడీపీ అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రజా ప్రభుత్వం ఏర్పడితేనే రాష్ట్రానికి భవిష్యత్తు అని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమ అన్నారు. విధ్వంసం, దోపిడీ వైసీపీ సర్కార్ విధానాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గంజాయికి అడ్డాగా మార్చారని విమర్శించారు. యువతకు జాబు రావాలంటే బాబు రావాలని అన్నారు. చంద్రబాబు సీఎం అయిన తర్వాత తొలి సంతకం మెగా డీఎస్సీపైనే అని చెప్పారు. రాష్ట్రాన్ని ఏలుతున్న అరాచకశక్తిని ఓటు అనే ఆయుధంతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. వైసీపీ పాలన పట్ల ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ఎన్డీయే కూటమి సృాఎష్టించే సునామీలో జగన్ అరాచక ప్రభుత్వం కొట్టుకు పోవడం ఖాయమని జోస్యం చెప్పారు.



## దేవాలయ పాలకవర్గాల్లో నాయీ బ్రాహ్మణులకు అవకాశం

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేవాలయాల పాలకవర్గాల్లో నాయి బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తామని యువనేత నారాలోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో నాయి బ్రాహ్మణులతో యువనేత ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ మున్సిపల్ కాంప్లెక్స్ లలో నాయి బ్రాహ్మణులకు కొన్నిషాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటాం. దేవాలయాల్లో క్షురకులుగా నాయి బ్రాహ్మణులను మాత్రమే నియమించే విషయమై గత జిఓలను పరిశీలించి సానుకూల నిర్ణయం తీసుకుంటాం. బీసీలకు నాడు-నేడు పెద్దపీట వేసింది తెలుగుదేశం మాత్రమే. నాయి బ్రాహ్మణులు అహర్నిశలు కష్టపడుతుంటారు. వారి కష్టాన్ని చూసి మంగళగిరి నియోజకవర్గంలోని నాయీ బ్రాహ్మణులకు 122 సెలూన్ షాపులకు కుర్చీలను అందించాం. మంగళగిరిలో సొంతనిధులతో 29 సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. పేదరికం లేని మంగళగిరే నా లక్ష్యం. తెలుగుదేశం పార్టీకి కులం, మతం, ప్రాంతీయ భేదం లేదు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1 ఉండాలన్నదే మా ఆశయం. జయహో బీసీ కార్యక్రమం ద్వారా బీసీ డిక్లరేషన్ ప్రకటించాం. బీసీలకు 50 ఏళ్లకే పెన్షన్ అందిస్తాం. ఆదరణ పథకాన్ని తిరిగి ప్రవేశపెట్టి ఏడాదికి వెయ్యికోట్లుఖర్చుచేస్తాం. రాష్ట్రవ్యాప్తంగా వృత్తిపనివారికి పనిముట్లు అందజేసి ఆదుకుంటాం. బీసీ కార్పోరేషన్లను బలోపేతం చేసి వారికి ఆర్థికచేయూత అందిస్తామని లోకేష్ తెలిపారు.

**యువనేత దృష్టికి నాయీబ్రాహ్మణుల సమస్యలు**

ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. నాయి బ్రాహ్మణులకు దేవాలయాల్లోని కేశఖండన శాలల్లో ఉపాధి కల్పించాలి. దేవాలయ కమిటీల్లో నాయిబ్రాహ్మణులను సభ్యులుగా నియమించాలి. కార్పోరేట్ సెలూన్లు వచ్చి తమ ఉపాధిని దెబ్బతింటోంది. తక్కువ అద్దెతో మున్సిపల్ కాంప్లెక్స్ లో షాపులు కేటాయించాలి. అమరావతిలో నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధ్వనంతరి వైద్య నారాయణ స్వామి దేవాలయం నిర్మించాలి.

# మంగళగిరి చేనేత గత వైభవానికి కృషి

**● రెట్టించిన ఉత్సాహంతో మంగళగిరిని అభివృద్ధి చేస్తా ● దక్షిణ భారతదేశంలో అతిపెద్ద గోల్డ్ సెజ్ ఏర్పాటుచేస్తా ● మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్**

గుంటూరు నుంచి సూర్య బ్యూరో ప్రతినిధి : మంగళగిరిలో చేనేత మగ్గాలను అప్ గ్రేడ్ చేసి, ప్రస్తుతం వెయ్యిలోపు ఉన్న మగ్గాలను 5వేలకు చేర్చుతామని, మంగళగిరి చేనేతకు గతవైభవం తెస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి కొండపనేని టౌన్ షిప్ వాసులతో యువనేత సమావేశమయ్యారు. తొలుత మంగళగిరికి చెందిన చేనేత ప్రముఖుడు జంజనం శ్రీనివాసరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబసభ్యులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. టౌన్ షిప్ వాసులతో లోకేష్ మాట్లాడుతూ చీరాల, ధర్మవరంలలో చేనేతలు తమ మగ్గాలను అప్ గ్రేడ్ చేసుకుని తమ ప్రాభవాన్ని నిలబెట్టుకున్నారు. మంగళగిరిలో మాత్రం గతంలో 20వేలు ఉన్న మగ్గాలు ఇప్పుడు వెయ్యిలోపు తగ్గిపోయాయి. యువతరం ఈ వృత్తిలోకి రాకపోవడమే గాక పవర్ లూమ్స్ నుంచి చేనేతకు గట్టిపోటీ ఉంది. చేనేత మగ్గాల అప్ గ్రేడ్ చేసి, మార్కెటింగ్ సౌకర్యం మెరుగుపర్చడానికి తాము ప్రయోగాత్మకంగా వీవర్స్ శాలను ఏర్పాటుచేశాం. ఈ మోడల్ ను అమలుచేయడం ద్వారా చేనేతలను ప్రోత్సహించి 5వేల మగ్గాలకు చేర్చి, వారి ఆర్థిక స్థిగతులను మార్చాలన్నదే నా లక్ష్యం అని లోకేష్ అన్నారు.

**పన్నులభారం తప్ప వసతులు లేవు**

ప్రజలపై పన్నుల భారం మోపడానికే మంగళగిరి-తాడేపల్లి కార్పోరేషన్ ఏర్పాటుచేశారు తప్ప.. మౌలిక వసతుల కల్పనలో పంచాయతీ కంటే ఇక్కడి పరిస్థితులు దారుణంగా ఉన్నాయని నారా లోకేష్ పేర్కొన్నారు. తాను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక యూనిట్ బేస్డ్ అభివృద్ధికి చర్యలు చేపడతాం. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, ఆరోగ్యకేంద్రాలు, పార్క్ లు ఏర్పాటుచేస్తాం. తర్వాత జోనల్ వారీగా పెద్దపెద్ద పార్క్ లు ఏర్పాటుచేస్తాం. 20 ఏళ్లకు సరిపడా దామాషా ప్రకారం భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ఈటీటీ ప్లాంట్ ల ద్వారా శుద్ధిచేసి చేసి వదులుతాం. కృష్ణానది నుంచి పైప్ లైన్ ఏర్పాటుచేసి కుళాయిల ద్వారా అపార్ట్ మెంట్ వాసులతో సహా ప్రతి ఇంటికీ పైప్ లైన్ ద్వారా తాగునీరు అందిస్తాం. మంగళగిరిలో స్వర్ణకార వృత్తిపై అనేకమంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. దక్షిణాదిలోనే అతిపెద్ద గోల్డ్ సెజ్ ఏర్పాటుచేసి మంగళగిరిని గోల్డ్ హబ్ గా రూపొందిస్తాం. డిజైన్, ప్రొడక్షన్, టెస్టింగ్ వంటి సౌకర్యాలతో పాటు ల్యాబ్ డైమండ్స్ తయారీని ప్రోత్సహిస్తాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెస్తాం. క్రిటికల్ ఇన్ ఫ్రా, సోషల్ ఇన్ ఫ్రాలను అభివృద్ధి చేస్తాం. నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లనిర్మాణం చేపడతాం, తాడిపత్రి మోడల్ లో పారిశుద్ధ్యానికి చర్యలు తీసుకుంటాం. రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి మంగళగిరిని ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని లోకేష్ చెప్పారు.

**లోకేష్ దృష్టికి టౌన్ షిప్ వాసుల సమస్యలు**

ఈ సందర్భంగా కొండపనేని టౌన్ షిప్ వాసులు పలు సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. మంగళగిరిలో చేనేతలకు మార్కెటింగ్ మద్దతుతోపాటు రాయితీపై ముడిసరుకును అందజేయాలి. దళితులకు గత ప్రభుత్వం అమలు చేసిన ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, సంక్షేమ కార్యక్రమాలను పునరుద్దరించాలి. పేద, మధ్య



తరగతి విదేశీ విద్యాభ్యాసానికి బ్యాంకులు 11శాతం వడ్డీవసూలు చేస్తున్నాయి. ఇది మోయలేని భారంగా ఉంది. గతంలో మాదిరిగా విదేశీ విద్య పథకాన్ని అమలుచేయాలి. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఫ్రీ సెట్లు పెంచి పేదవిద్యార్థులకు వైద్య విద్య అందుబాటులోకి తేవాలి. ప్రభుత్వాసుపత్రులను అభివృద్ధి చేయాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ మంగళగిరిలో చేనేతల ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు చేపడతాం. ఎస్సీలకు గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ పునరుద్దరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్యను పునరుద్దరించి పేద, మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలుస్తాం. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో మెరిట్ కోటా పెంపుదలకు చర్యలు తీసుకుంటాం. మంగళగిరి ప్రజలను తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే రాబోయే ప్రజాప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని లోకేష్ పేర్కొన్నారు.

## చేనేతను ప్రోత్సహిస్తా
# పద్మశాలీలకు అండగా ఉంటా



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : పద్మశాలీల సంక్షేమం కోసం చేనేత రంగాన్ని ప్రోత్సహించి వారి ఆర్థిక అభ్యున్నతి కోసం కృషి చేస్తానని పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. మంగళవారం పద్మశాలీ సంఘీయుల ఆత్మీయ సమావేశం భవానీపురం ఎస్ కన్వెన్షన్ లో నిర్వహించారు. కార్యక్రమానికి సుజనా చౌదరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పద్మశాలీలు క్రమశిక్షణ కలిగిన వారని సున్నిత మనస్కులని వారి సంక్షేమం కోసం పాటుపడతానని సుజనా హామీ ఇచ్చారు పద్మశాలీయులను వైసీపీ ఓటు బ్యాంకుగా వాడుకోవడం దురదృష్టకరమన్నారు. తాను మాటల మనిషిని కాదని చేతల్లో చేసి చూపుతానని, పేద పద్మశాలీల ఇళ్ల నిర్మాణం. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యులను చేయడం, పద్మశాలీలకి నామినేటెడ్ పోస్టులను కల్పించడం, కమ్యూనిటీ హాల్ ఏర్పాటుపై కూటమి అధికారంలోకి రాగానే త్వరితగతిన నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం పద్మశాలీలకు తూతూమంత్రంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిందని, కానీ వారి సంక్షేమానికి నిధులు మాత్రం కేటాయించలేదని సుజనా గుర్తు చేశారు. తనను గెలిపిస్తే పద్మశాలీలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కామాక్షి స్వర్ణకార సంఘం అధ్యక్షులు కేశనం శివ భావన్నా రాయణ మాట్లాడుతూ గత ఎన్నికల్లో పద్మశాలీలకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపడతామని చెప్పి వైసీపీ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ మాట తప్పారన్నారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీలందరూ ఐక్యంగా ఉండి వైసీపీకి గుణపాఠం చెప్పాలని పిలువు ఇచ్చారు. నియోజకవర్గ పద్మశాలీలందరూ కూటమిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘ నాయకులు దివి మురళీకృష్ణ అవ్వారు శ్రీనివాసరావు గోలి భాస్కరరావు కాజా శేషగిరిరావు ముట్టే రామచంద్రరావు పద్మశాలియ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పిఠాపురంలో జన గర్జన



**● విజయోస్తూ.. అంటూ దీవించిన పిఠాపురం ప్రజలు ● సమధికోత్సాహంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రజానీకం ● జనసేన నాయకులు, జన సైనికులు, వీర మహిళలు ● హారతులు, పూల వర్షంతో మురిసిన పిఠాపురం ● అంగరంగ వైభవంగా సాగిన పవన్ కళ్యాణ్ నామినేషన్ ఊరేగింపు**

పిఠాపురం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : హనుమజ్జయంతి రోజున ఇష్ట దైవం ఆశీస్సులతో నామినేషన్ వేసేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అభిమానులు కోలాహలం నడుమ ర్యాలీగా వెళ్లారు. పిఠాపురం ప్రజానీకం స్వచ్ఛందంగా ఆయన వెంట తరలిరాగా హనుమాన్ జెండా చేతబూని ఎన్నికల సంగ్రామానికి బయలు దేరారు. ఆ మహాద్భుత ఘట్టం మంగళవారం పిఠాపురం నియోజకవర్గంలో ఆవిష్కృతమైంది. పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు కార్యక్రమానికి వేలాదిగా ప్రజానీకం మద్దతుగా తరలివచ్చింది. ఎక్కడ చూసినా జనంతో కిక్కిరిసిన రహదారులు, పూల వర్షంతో తడిసి ముద్దయిన పురవీధులు, వేల సంఖ్యలో ద్విచక్ర వాహనాల ర్యాలీలు, జనసేనతో పాటు జాతీయ జెండాలు, టీడీపీ, బీజేపీ జెండాల రెపరెపలు మంగళవారం పిఠాపురాన్ని ముంచెత్తాయి. పవన్ కళ్యాణ్ నామినేషన్ దాఖలు ఘట్టానికి మద్దతుగా తరలివచ్చి విజయోస్తూ అంటూ ఆయన్ని ఆశీర్వదించారు.

**హారతి పట్టి, వీరతిలకం దిద్దిన వర్మ దంపతులు**

ఉదయం 9.30 గంటలకు చేబ్రోలులోని ఆయన నివాసంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వీర మహిళలు గుమ్మడి కాయలతో హారతులు పట్టి దిష్టి తీయగా పవన్ కళ్యాణ్ ముందుకు కదిలారు. నియోజకవర్గ పెద్దలు భారీ మెజారిటీతో మిమ్మల్ని గెలిపిస్తామంటూ ఈ సందర్భంగా ప్రతినబూనారు. అప్పటికే వేలాదిగా తరలివచ్చిన జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు జయజయధ్వానాల మధ్య గోకుల్ గ్రాండ్ హోటల్ కి చేరుకున్నారు. అక్కడ నామినేషన్ దాఖలు చేయడానికి బయలుదేరిన పవన్ కళ్యాణ్ కి పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ వర్మ , ఆయన సతీమణి హారతులు పట్టి వీర తిలకం దిద్ది సాగనంపగా, పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఆశీర్వచనాలు స్వీకరించారు. వేద పండితులు దిగ్విజయోస్తు అంటూ దీవెనలు అందించారు. మణి చౌదరి క్రైస్తవ మత ప్రార్థనలు చేసి దీవెనలు ఇచ్చారు. అక్కడి నుంచి కిక్కిరిసిన జన సందోహం మధ్య ర్యాలీగా బయలుదేరి గొల్లప్రోలు ఆర్టీసీ బస్టాండ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రచార రథం మీదకు ఎక్కి పవన్ కళ్యాణ్ ర్యాలీగా బయలుదేరగా స్థానిక మహిళలు దారి పొడుగునా హారతుల స్వాగతం పలికారు. ప్రతి హారతిని స్వీకరిస్తూ, ఆడపడుచులు, జనసైనికులకు కరచాలనాలు చేస్తూ ముందుకు సాగారు. ఆడపడుచులు హారతులతో వచ్చిన ప్రతి చోటా ఆగి హారతులు స్వీకరించి మరీ పవన్ కళ్యాణ్ ముందుకు సాగారు.

**మండుడెండలోనూ దిక్కులు పిక్కటిల్లేలా**

గొల్లప్రోలు ఎమ్మార్వో ఆఫీస్, బస్టాండ్ సెంటర్, పిఠాపురం దూళ్ల సంత, చర్చ్ రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా పిఠాపురం ప్రజానీకం మొత్తం శ్రీ పవన్ కళ్యాణ్ గారి నామినేషన్ కు కదలిరాగా, జనసేనాని కూడా అదే ఉత్సాహంతో సుమారు మూడు గంటలపాటు రోడ్ షోలో పాల్గొన్నారు. శ్రమ శక్తిని గౌరవిస్తూ ఎర్రటి తలపాగా ధరించి, కూటమి పక్షాలకు గౌరవం ఇస్తూ టీడీపీ, బీజేపీ కండువాలను మెడన ధరించి ర్యాలీ ఆద్యంతం ఆకట్టుకున్నారు. పవన్ కళ్యాణ్ ప్రచార రథం జాతీయ జెండాతో ముందుకు సాగింది. దూళ్ల సంత ప్రాంతంలో రెల్లి సోదరులు అఖండ మెజారిటీతో జనసేనానిని గెలిపిస్తామంటూ ప్రదర్శించిన బోర్డులు స్వీకరించి ఉత్సాహపరిచారు. ఈ సెంటర్ లో ఎస్సీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీకి మద్దతు తెలిపారు.

**మా భవిష్యత్తు నువ్వే పవనన్న**

నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చిన పిఠాపురం యువత మా భవిష్యత్తు నువ్వే పవనన్న అంటూ నినదించారు. తరగని ఆత్మవిశ్వాసంతో అడుగులు వేస్తే విజయం తథ్యం అంటూ మరికొంత మంది యువత ప్లకార్డులు ప్రదర్శించారు. పిఠాపురం కోర్టు సెంటర్ లో ర్యాలీకి మద్దతుగా న్యాయవాదులు సైతం బయటకు వచ్చి మేమంతా మీ వెంటే అంటూ నినదించారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో పవన్ కళ్యాణ్ నామినేషన్ పత్రాలతో ఎంపీడీఓ కార్యాలయంలో ప్రవే శించారు. రోడ్ షోలో పిఠాపురం టీడీపీ ఇంఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, పార్టీ ప్రధా న కార్యదర్శి కొణిదల నాగబాబు , కాకినాడ పార్లమెంటు జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, బీజేపీ ఇంఛార్జ్ కృష్ణంరాజు, మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పవన్ కళ్యాణ్ తో ఉన్నారు.

## బొత్స దోచిందెంత.. జగన్‌కు రావాల్సిన
# వాటా ఎంత : పట్టాభి



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ పై టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మళ్లీ వైసీపీ అధికారంలోకి రాదనే విషయం జగన్ కు అర్థమయిందని... అందుకే రాష్ట్రమంతా చివరిసారిగా తిరుగుతున్నారని అన్నారు. అవినీతి లెక్కలు చూసుకోవడానికే మేమంతా సిద్ధం పేరుతో ఆయన జిల్లాల పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు. ఏం చేశారో చెప్పుకోవడానికి జగన్ చేసిందేముందని ప్రశ్నించారు. ఇది తన ప్రశ్న మాత్రమే కాదని... రాష్ట్ర ప్రజలందరిలో ఇదే ప్రశ్న తలెత్తుతోందని అన్నారు. అంతులేని దోపిడీ, వినాశనం తప్ప జగన్ చేసిందేమీ లేదని పట్టాభి మండిపడ్డారు. గత ఐదేళ్లగా ప్రతి జిల్లాను దోచుకున్నారని విమర్శించారు. మద్య నిషేధం చేస్తామని హామీ ఇచ్చి... నాసిరకం మద్యం అమ్ముతూ వేల కోట్ల రూపాయలను దోపిడీ చేశారని అన్నారు. విజయనగరం జిల్లాను మంత్రి బొత్స కుటుంబం దోచుకుందని చెప్పారు. బొత్స కుటుంబం దోచిందెంత... జగన్ కు రావాల్సిన వాటా ఎంత అనేది ఈనాటి విజయనగరం జిల్లా పర్యటనలో తేల్చుకుంటారని అన్నారు. ఇలాంటి వాటాలు తేల్చుకోవడానికే అన్ని జిల్లాల్లో జగన్ పర్యటిస్తున్నారని చెప్పారు. దోచుకోవడానికి ఇంకా ఏం మిగిలిందా? అని చూసుకోవడానికి జగన్ తిరుగుతున్నారని పట్టాభి మండిపడ్డారు. ఒక్క ఛాన్స్ ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని అన్నారు. వేల కోట్లు దోచుకుని, దాచుకోవడమే జగన్ పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. జగన్ ఏం చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు.

# గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు చేపట్టండి



**● ఉపాధి హామీ పనులను చేసిన కూలీలకు సకాలంలో సొమ్ము చెల్లించండి ● సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను త్వరిత గతిన నీటితో నింపండి ● సిఎస్ డా.కెఎస్.జవహర్ రెడ్డి**

విజయవాడ నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : రాష్ట్రంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు నిర్వహించేందుకు ప్రస్తుతం మంచి అనుకూల సమయమని కావున అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున ఉపాధి పనులు చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.రాష్ట్రంలో తాగునీరు,ఉపాధి హామీ పనులు,నీటి సరఫరా,విద్యుత్ సరఫరా పరిస్థితులపై మంగళవారం విజయవాడ లోని సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఎస్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోను పెద్ద ఎత్తున ఉపాధి హామీ పనులు చేపట్టాలని అన్నారు.అలాగే ఉపాధి పనులు నిర్వహించిన కూలీలకు సకాలంలో కూలి సొమ్ము చెల్లించాలని చెప్పారు. తాగునీటి పరిస్థితులపై సిఎస్ సమీక్షిస్తూ ప్రకాశం బ్యారేజి నుండి నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా విడుదల చేసిన నీటితో సకాలంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.అదే విధంగా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి గల ఆవాసాలు,కాలనీలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేసే ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇందుకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిస్థితులను ఎప్పటి కప్పుడు పరిశీలించి ఎక్కడా తాగునీటికి ఇబ్బంది లేకుండా సకాలంలో అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సిఎస్ స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్రంలో విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఆయన సమీక్షించారు.విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రజల నుండి ఏవిధమైన ఫిర్యాదులు వస్తున్నది వాటిని ఎంత సమయంలో పరిష్కరిస్తుంది తదితర అంశాలపై ట్రాన్స్కో అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జల వనరులు,పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద సోమవారం 22 లక్షల 59 వేల మంది కూలీలకు పని కల్పించినట్టు వివరించారు.ఉపాధి కూలీలకు 9వ తేదీ వరకు కూలి సొమ్ము చెల్లించామన్నారు.రానున్న రోజుల్లో పెద్ద సంఖ్యలో పనులు చేపట్టేందుకు వీలుగా తగినన్ని షెల్ఫ్ ఆఫ్ వర్క్సు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్లకు సూచించారు.తాగునీటి ఎద్దడి గల ఆవాసాలకు ట్యాంకులు ద్వారా మంచి నీటిని సరఫరా చేసేందుకు గాను 13 జిల్లాల కలెక్టర్ల నుండి ప్రతి పాదనలను వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 234 ఆవాసాలకు ట్యాంకులు ద్వారా మంచి నీటిని సరఫరా చేస్తున్నట్టు తెలిపారు. విద్యుత్ సరఫరా పరిస్థితులపై ఎపి జెన్కో ఎండి కెవిఎన్ చక్రధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకు సరాసరిన 245 నుండి 250 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని వివరించారు. విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ ను సరఫరా చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వినియోగదారుల నుండి వచ్చే ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించడం జరుగుతోందని అన్నారు. ఈ సమావేశంలో ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్,జల వనరుల శాఖ ఇఎన్సి నారాయణ రెడ్డి,విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్, ఎస్పిడిసిఎల్ సిఎండి సంతోష్ రావు,గద్రడ్ డైరెక్టర్ కెవి భాస్కర్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఉండిలో శివ స్వతంత్ర
# అభ్యర్థిగా నామినేషన్



పశ్చిమగోదావరి: ఉండి నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు కలవపూడి శివ స్వతంత్ర అభ్యర్థిగా మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచార హోరు ఒక రకంగా ఉంటే ఉండి నియోజకవర్గంలో మాత్రం పోరు రసవత్తరంగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ ఒంటరి పోరుబాట ఇందుకు కారణంగా కనిపిస్తోంది. స్వతంత్ర అభ్యర్థులుగా ఎంతో మంది పోటీ చేసినప్పటికీ గెలుస్తామన్న ధీమా కొందరిలోనే ఉంటుంది. ఆ కొందరిలో ఉన్నాడు ఉండి స్వతంత్ర అభ్యర్థి కలవపూడి శివ. నామినేషన్ దాఖలు చేసే రోజులు దగ్గరలో పడుతున్న నేపథ్యంలో కల్వపూడి శివ స్వతంత్ర పోరు కీలకంగా మారింది. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కలవపూడి శివ ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు గత నెల రోజులకు పైగా ప్రచారాన్ని ప్రారంభించి చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఫిదా బిక్కి అనే బేధం లేకుండా ప్రజల్లోకి దూసుకెళ్తున్నారు. కనీసం తనను సంప్రదించకుండా ముందుగానే టికెట్ ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటానని ప్రకటించారు. ఇందులో భాగంగానే ఆయన ప్రజల్లోకి వెళ్లడంతో తెలుగుదేశం పార్టీ ఒక వర్గంతో పాటు ప్రజలు స్వచ్ఛందంగా ఆయనతో పాటు కలిసి రావడంతో ఇటు వైసిపి అటు టిడిపి వర్గాల్లో నిరాశ నిస్పృహలు చోటుచేసుకున్నాయి.

# రేవంత్ రెడ్డికి నాపై కక్ష

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఓటుకు నోటు కేసు తప్ప తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంకా కక్ష ఏమి ఉంటుందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. 2015లో ఓటుకు నోటు కేసు ద్వారా తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు ఆయన కుట్ర చేశారని ఆరోపించారు. ఎమ్మెల్సీ స్టీఫెన్ సన్‌కు రూ.50 లక్షలు ఇవ్వజూపి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని తెలిపారు. తనపై రేవంత్ రెడ్డికి అదే కక్ష ఉందన్నారు. మంగళవారం టీవీ9లో 'లైవ్ షో విత్ కేసీఆర్' కార్యక్రమంలో ఆయన ఓటుకు నోటు కేసు అంశంపై స్పందించారు.ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాను మళ్లీ ముఖ్యమంత్రిని అవుతానని విశ్వాసం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఈసారి గెలిస్తే ఇరవై ఏళ్లు ఉంటామన్నారు. మరోసారి ముఖ్యమంత్రిగా తొలి ఇంటర్వ్యూను మీకే ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు భ్రమలో పడి మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఓటేసినట్లు మా రివ్యూలో తేలిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి షాక్ తప్పదన్నారు. బీఆర్ఎస్ 8 నుంచి 12 సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు. బీజేపీకి సున్నా నుంచి 1 స్థానాలు మాత్రమే వస్తాయన్నారు.కడియం శ్రీహరి పార్టీ మారడంపై కూడా కేసీఆర్ స్పందించారు. కడియం శ్రీహరి తాను చచ్చి బీఆర్ఎస్‌ను బతికించారని వ్యాఖ్యానించారు. ఆయన ఖర్మ బాగాలేక కాంగ్రెస్‌లోకి వెళ్లారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని స్వేచ్ఛ... అధికారం పోయాక కడియం శ్రీహరికి గుర్తుకు వచ్చిందా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ మహా సముద్రమని... పిడికెడు మంది పోతే పోయేదేం లేదన్నారు. తాను రాజకీయ పార్టీతో తెలంగాణ ఉద్యమాన్ని నడిపానని... అందుకే ఇక ఫక్తు రాజకీయాలు చేస్తామని 2014కు ముందే చెప్పామని గుర్తు చేశారు. పార్టీ నుంచి వెళ్లిన వాళ్లలో కొంతమంది తనకు ఫోన్ చేస్తున్నారన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బయట పలువురు చెబుతుంటే రేవంత్ రెడ్డి ఖండించడం లేదన్నారు. అయినా కాంగ్రెస్ పార్టీలోనే చాలా అనిశ్చితి ఉందన్నారు. కాంగ్రెస్ వాళ్లలో కొంతమంది ఎమ్మెల్యేలు మా వాళ్లను సంప్రదిస్తున్నారని తెలిపారు. 20 నుంచి 25 మంది ఎమ్మెల్యేలం సిద్ధంగా ఉన్నట్లు తమకు చెబుతున్నారన్నారు. మనమంతా కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని వాళ్లే చెబుతున్నారని వ్యాఖ్యానించారు. మా వాళ్లతో ఆ ఎమ్మెల్యేలు సంప్రదింపులు జరుపుతున్నారన్నారు.

# మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం

**● వైసీపీ సోషల్ మీడియా సమావేశంలో సీఎం జగన్ ● విశాఖ ఆనందపురంలో వైసీపీ సోషల్ మీడియా సమావేశం ● సోషల్ మీడియా కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటానన్న జగన్ ● పార్టీ విజయం కోసం కృషి చేయాలని పిలుపు**

విశాఖపట్నం నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీ సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా విశాఖ ఆనందపురంలో వైసీపీ సోషల్ మీడియా విభాగంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సోషల్ మీడియా వింగ్ కు మీ జగనన్న ఎప్పుడూ అండగా ఉంటాడు అని స్పష్టం చేశారు. అనంతరం, తన నుదుటిపై గాయాన్ని చూపిస్తూ, ఈ దెబ్బ ఇక్కడి తగిలింది అంటే... ఇక్కడా (కంటికి) తగల్లేదు, ఇక్కడా (కణతకు) తగల్లేదు అంటే ఆ దేవుడు మనతో ఇంకా పెద్ద స్క్రిప్టునే రాయించే పనిలో ఉన్నాడు అని అర్థం అని వివరించారు. కాబట్టి, భయపడాల్సిన పనిలేదని, ఏపీలో 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాల్లో గెలిచేది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీయేనని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఒక్క సీటు కూడా ఎక్కడా తగ్గేందుకే వీల్లేదని అన్నారు. మీ చేతిలో ఉన్న ఫోనే మీ ఆయుధం అని, పార్టీ విజయం కోసం కృషి చేయాలని వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మనం ఇవాళ చంద్రబాబు, దత్తపుత్రుడి కుట్రలపై యుద్ధం చేస్తున్నాం... వందమంది చంద్రబాబులు వచ్చినా, వందమంది దత్తపుత్రులు వచ్చినా, వంద ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీవీ5లు వచ్చినా, జాతీయ పార్టీలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వారికి మద్దతు పలికినా ఈ జగన్ భయపడడు అంటూ సీఎం జగన్ వ్యాఖ్యానించారు. పైన ఆ దేవుడు, కింద మీరంతా ఈ జగనన్నకు అండగా ఉన్నారు అని పేర్కొన్నారు.






**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్**
**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సర్కిల్-12 (మెహదీపట్నం), ఖైరతాబాద్ జోన్**
**టెండరు ప్రకటన**

**నిట్ నెం.03/EE/CIRCLE-12/KZ/GHMC/2024-25,** **తేది: 22-04-2024**
**పని పేరు:** ఎలక్షన్ పనుల సంఖ్య 11. **అంచనా వ్యయం : 62.46 లక్షలు. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ తేది మరియు సమయం :** 23-04-2024 మ॥ 1.00 గం॥లకు. **బిడ్స్ స్వీకరణకు చివరి తేది మరియు సమయం:** 26-04-2024 మ॥ 1.00 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 12, KZ, GHMC, ఖైరతాబాద్, ఫోన్: 9989930651. కమీషనర్, GHMC. తదుపరి వివరములను ఇ-ప్రొక్యూర్‌మెంట్ అనగా https://tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-12, (KZ) GHMC
DIPR.RO.No.11971-PP/CL/Advt/1/2024-25 , Dt : 23-04-2024

DBS
**వేలం ప్రకటన**

మా బ్యాంక్ యొక్క దిగువ పేర్కొన్న జ్యూవెల్ లోన్ కస్టమర్‌లు మా రిమైండర్‌లు మరియు రిజిస్టర్డ్ అడ్రస్ కారణంగా రసీదుతో కూడిన రిజిస్టర్ చేసిన పోస్ట్‌ను ఇప్పటికే వారికి పంపిన తర్వాత కూడా వారి రుణ ఖాతాలను సెటిల్ చేయడంలో విఫలమయ్యారని సమాచారం.
పూర్తి రుణ మొత్తాన్ని **02.05.2024**న లేదా అంతకు ముందు సెటిల్ చేయకపోతే, కస్టమర్ తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు **02.05.2024న ఉదయం 11.00 గంటలకు** లేదా బ్యాంకుకు అనుకూలమైన మరేదైనా తేదీకి వేలం ద్వారా విక్రయించబడతాయి.తదుపరి నోటీసు లేకుండా మరియు బ్యాంక్ ప్రాంగణంలో లేదా ఈ-వేలం ప్లాట్‌ఫారమ్‌లో బహిరంగ వేలం విక్రయం ద్వారా బ్యాంక్ యొక్క పూర్తి సంతృప్తి కోసం. https://egold.auctiontiger.net

| Ref. No. | కస్టమర్ పేరు | బ్రాంచ్ పేరు | స్థూల ఆదాయం | నికర ఆదాయం |
|---|---|---|---|---|
| 41132080 | నల్లపు స్వామి | లక్సెట్టిపేట్ | 32.60 | 28.00 |
| 47733001 | కేతావత్ శ్రీనివాస్ నాయక్ | మెహదీపట్నం, హైదరాబాద్ | 68.90 | 68.30 |
| 29930240 | దిబ్బ గల్లా రవి కుమార్ | హబ్సిగూడ, హైదరాబాద్ | 50.00 | 47.00 |

తేది : 22.04.2024
స్థలం : చెన్నై
అధీకృత అధికారి
డిబిఎస్ బ్యాంక్ ఇండియా లిమిటెడ్
* DBS బ్యాంక్ ఇండియా లిమిటెడ్ అనేది DBS బ్యాంక్ లిమిటెడ్ సింగపూర్ నుండి పూర్తి లైసెన్స్ క్రింద అనుబంధ సంస్థ



# నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: వేసవి సెలవుల కోసం ఎంతో ఆత్రుతగా ఎదురు చేస్తో న్న విద్యార్థులకు శుభవార్త. మంగళవారం ఒక్కరోజు పాఠశాలలకు వెళ్తే.. బుధవారం ఆ నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ఏప్రిల్ 24 నుంచి వే సవి సెలవులు ప్రారంభం కానున్నాయి. జూన్ 11వ తేదీ వరకు ఈ సెలవులు కొనసాగుతాయని పాఠశాల విద్యాశాఖ తెలిపింది. 2024- 25 విద్యా సంవత్సరానికి గానూ జూన్ 12వ తేదీన పాఠశాలలు పు నః ప్రారంభం కానున్నాయి. 1 నుంచి 9వ తరగతి వరకు మంగళవారం విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేసి, తల్లిదండ్రుల తో సమావేశం నిర్వహించనున్నారు. రోజురోజుకూ పెరుగుతోన్న ఉష్ణోగ్రతల నేపథ్యం లో ప్రస్తుతం ఒంటిపూట బడులు కొనసాగుతున్నాయి. మార్చి 15 నుంచి ఒంటి పూ ట బడులు మొదలు కాగా, మంగళవారం తో ముగియనున్నాయి. ఏడాది పాటు పు స్తకాలు, పరీక్షలతోకుస్తీ పట్టిన విద్యార్థులు.. వేసవి సెలవుల్లో హాయిగా ఎంజాయ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. వేసవిలో ఎండలు మండిపోతున్నాయి. పెద్దలే ఆ వేడిని తట్టుకోలేకపోతున్నారు. ఇక చిన్నారుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఇప్పటికే పది, ఇంటర్ పరీక్షలు పూర్తయ్యాయి. బుధవారం ఇంటర్ ఫలితాలు వెలువడనుండగా, ఈ నెల 30న టెన్త్ ఫలితాలు వెలువడనున్నాయి.

# హనుమాన్ చాలీసా వినడం నేరమా

## కాంగ్రెస్ పాలనపై ప్రధాని మోడీ విసుర్లు

● రామనవమి నాడు రాజస్థాన్‌లో తొలి శోభా యాత్ర జరపటంపై హర్షం ● హిందూ పండుగలను నిషేధించిన ఘనత హస్తం పార్టీది ● సురక్షిత దేశం, సురక్షిత ప్రభుత్వం ఎలా సాధ్యమో రాజస్థాన్‌కు తెలుసు ● ప్రజలను విడగొట్టే ప్రయత్నం జరుగుతోంది జాగ్రత్త ● టాంక్-సవాయ్ మథోపూర్లలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని



టాంక్: కాంగ్రెస్ హయాంలో 'హనుమాన్ చాలీసా' వినడం కూడా నేరంగా చూసేవారని, ఇందువల్ల రాజస్థా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఈ ఏడాది తొలిసారిగా 'రామనవమి' సందర్భంగా రాష్ట్రంలో శోభా యాత్ర ఊరేగింపు జరిగిందని చెప్పారు. టాంక్-సవాయ్ మథోపూర్లో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా నిత్య పారాయణం చేసే రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో రామనవమిని కాంగ్రెస్ నిషేధించిందని అన్నారు. హనుమాన్ జయంతి గురించి మాట్లాడాలనుకున్నప్పుడు కొద్ది రోజుల క్రితం నాటి ఒక ఫోటో తనకు గుర్తుకువచ్చిందని మోదీ చెప్పారు. కాంగ్రెస్ పాలిత కర్ణాటకలో ఇటీవల ఒక వ్యాపారి తన దుకాణంలో కూర్చొని హనుమాన్ చాలీసా వింటుండగా కొందరు వ్యక్తులు అతిదారుణంగా అతన్ని చితకబాదారని గుర్తుచేశారు. "2014లో మీరు ఢిల్లీకి సేవ చేసే అవకాశం మోదీకి ఇచ్చారు. దేశం ఎన్నడూ ఊహించని ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం. కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జమ్మూకశ్మీర్లో మన జవాన్లపై అనునిత్యం రాళ్ల వర్షం కురిసేది. సరిహద్దుల నుంచి శత్రువులు మన సైనికులపై పడి తలలు తెరనరుకుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండేది. సైనికులకు 'వన్ ర్యాంక్ వన్ ఫెన్షన్' అమలు చేయలేదు. బాంబు పేలుళ్లు చేటుచేసుకునేవి. కాంగ్రెస్ హయాంలో నేరాల్లో రాజస్థాన్ నెంబర్ వన్గా ఉండేది" అని మోదీ తెలిపారు. దశాబ్దాలుగా సరిహద్దుల్లో దేశాన్ని రాజస్థాన్ కాపాడుతూ వచ్చిందని, సురక్షిత దేశం, సురక్షిత ప్రభుత్వం ఎలా సాధ్యమో రాజస్థాన్కు బాగా తెలుసునని, 2014, 2019లో రాజస్థాన్ సమష్టిగా దేశంలో పటిష్ట బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గట్టి చేయూతనిచ్చిందని ప్రశంసించారు. ఐక్యతే రాజస్థాన్ సంపద అని, విడిపోతే శత్రువు దానిని తనకు అనుకూలంగా మార్చుకుంటాడని అన్నారు. ఇప్పుడు కూడా రాజస్థాన్ను, రాజస్థాన్ ప్రజలను విడగొట్టే ప్రయత్నం జరుగుతోందని, ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలని ప్రధాని హెచ్చరించారు. గత పదేళ్లలో నిలకడైన, నిజాయితీ కలిగిన ప్రభుత్వం ఉండే దేశం ఎంతగా అభివృద్ధి చెందుతుందో అంతా చూశారని అన్నారు. హనుమాన్ జయంతి పర్వదినం సందర్భంగా అందరికీ మోదీ శుభాకాంక్షలు తెలిపారు.





# దీదీకి ధైర్యం లేదు

● పౌరసత్వ సవరణ చట్టంలో జోక్యం చేసుకోలేదు
● సందేశ్ఖాలీ తరహా ఘటనలు పునరావృతం కానివ్వం
● అందుకే మోడీని తిరిగి ప్రధాని కావాలని జనం కోరుకుంటున్నారు
● రాష్ట్రంలో అడుగడుగునా టీఎంసీ నేతల అవినీతి
● టీఎంసీ సర్కారుపై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా విమర్శలు

కోల్కతా: కాంగ్రెస్కు కానీ, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి కానీ.. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పౌరసత్వ సవరణ చట్టం లో జోక్యం చేసుకునే ధైర్యం లేదని భాజపా అగ్ర నాయకుడు అమిత్ షా అన్నారు. రాష్ట్రంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన హిందువులు, బౌద్ధులకు భారత్లో పౌరసత్వం ఇస్తే.. మీకు వచ్చిన సమస్య ఏంటని అడుగుతున్నాను. తమ రాష్ట్రంలోకి చొరబాటుదారులు ప్రవేశించకుండా అడ్డుకోవాలని బెంగాల్ ప్రజలు కోరుకుంటే, సందేశ్ఖాలీ తరహా ఘటనలు చోటుచేసుకోకుండా ఉండాలంటే.. మోదీ మళ్లీ ప్రధానిగా రావాలి. గత ఎన్నికల్లో 18 సీట్లు ఇచ్చారు.. ప్రతిగా మోదీ రామమందిరం తీసుకువచ్చారు. ఈసారి 35 సీట్లు ఇస్తే.. చొరబాట్లను ఆపేస్తారు. తన ఓటు బ్యాంక్పై దృష్టిపెట్టిన మమతాబెనర్జీ.. సందేశ్ఖాలీలో మహిళల్ని వేధించినా పట్టించుకోలేదు. కానీ హైకోర్టు జోక్యంతో ఇప్పుడు నిందితుడు జైల్లో ఉన్నాడు. భాజపాకు ఓటు వేయండి. అప్పుడు దీదీ గుండాలు తలకిందులుగా వేలాడతారు అని అమిత్ షా అన్నారు. ఈసారి తమ లక్ష్యం 35 లోక్సభ స్థానాలు సాధించడమని వెల్లడించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.7 లక్షల కోట్లను రాష్ట్రానికి ఇచ్చిందని తెలిపారు. కానీ టీఎంసీ నేతలు మాత్రం అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. 10 సంవత్సరాల క్రితం టీఎంసీ నేతలు చిన్నపాటి ఇళ్లల్లో ఉండేవారు. సైకిల్ మీద తిరిగేవారు. కానీ ఇప్పుడు నాలుగు అంతస్తుల భవనాల్లో నివసిస్తూ.. కార్లలో చక్కర్లు కొడుతున్నారు. అందంతా ప్రజల సొమ్మే అంటూ విమర్శలు చేశారు. సార్వత్రిక ఎన్నికలకు కొద్ది రోజుల్లో ప్రకటన వస్తుందనగా మార్చి నెలలో మోదీ సర్కార్ సీఏఏ అమలుకు నోటిఫికేషన్ ఇచ్చింది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్ల నుంచి భారత్కు శరణార్థులుగా వచ్చిన ముస్లిమేతరులకు మన దేశ పౌరసత్వాన్ని కల్పించడం లక్ష్యంగా దానిని జారీ చేసిన సంగతి తెలిసిందే.



# కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీ మే 7 వరకూ పొడిగింపు

● రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాలు జారీ ● ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి చెందిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ ● తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కి చెందిన మనీలాండరింగ్ కేసులో తీహార్ జైలులో ఉన్న ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడిషియల్ కస్టడీని మే 7వ తేదీ వరకూ రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారంనాడు పొడిగించింది. ఆయనతో పాటు ఈ కేసులో నిందితులుగా ఉన్న బీఆర్ఎస్ నేత కె.కవిత, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున గోవా ఎన్నికల్లో ఫండ్ మేనేజర్గా వ్యవహరించిన చంద్రప్రీత్ సింగ్ జ్యుడిషయల్ కస్టడీని కూడా మే 7 వరకూ కోర్టు పొడిగించింది. మంగళవారంతో ఈ ముగ్గురి కస్టడీ ముగియడంతో వీరిని వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ముందు హాజరుపరిచారు.

మరో 14 రోజులు కస్టడీకి ఇవ్వాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో కోర్టు అనుమతించింది. కాగా, జైలులో కేజ్రీవాల్ షుగర్ లెవెల్స్ పెరగడంతో ఆయనకు సోమవారం సాయంత్రం స్వల్ప మోతాదులో ఇన్సులెన్ ఇచ్చారు. దీనికి ముందు తన భార్య సునితా కేజ్రీవాల్ సమక్షంలో ప్రతిరోజూ 15 నిమిషాల పాటు మెడికల్ కన్సల్టేషన్కు అనుమతించాలంటూ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ను కోర్టు తిరస్కరించింది. అయితే, ప్రత్యేక కన్సల్టేషన్ అవసరమైతే ఎయిమ్స్ డైరెక్టర్ ఆధ్వర్యంలో మెడికల్ బోర్డును ఏర్పాటు చేసి వైద్య చికిత్స కల్పించాలని తీహార్ జైలు అధికారులను ఢిల్లీ కోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో కేజ్రీవాల్ ఒంట్లో చక్కెర స్థాయి పెరగడంతో ఆయనకు స్వల్ప మోతాదులో వైద్యులు ఇన్సులెన్ ఇచ్చారు. దీనిపై ఆమ్ ఆద్మీ పార్టీ హర్షం వ్యక్తం చేసింది.

హనుమాన్ జయంతి సందర్భంగా తమకు ఈ వార్త ఎంతో ఆనందం కలిగించదని, ఇదంతా భగవంతుని ఈశీస్సుల ఫలితమేనని ప్రకటించింది. ఎయిమ్స్ వైద్యుల సూచన మేరకు కేజ్రీవాల్కు లో-డోస్ ఇన్సులెన్ రెండు యూనిట్లు ఇచ్చినట్టు తీహార్ జైలు అధికారులు వెల్లడించారు.

# కేంద్ర మంత్రులు నగరానికి రాక

● బిజెపి ఎంపీ అభ్యర్థుల నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు
● కేంద్రమంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, హైదరాబాద్ ఎంపీ మాధవి లత నామినేషన్‌కు హాజరు ● విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ జయశంకర్ ఆదిలాబాద్‌లో పాల్గొంటారు ● సికింద్రాబాద్, నాగర్ కర్నూల్‌లలో నామినేషన్‌లో గుజరాత్ సీఎం భూపేంద్ర బాయ్ పటేల్ హాజరు ● నిజామాబాద్‌లో ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి హాజరు
కరీంనగర్‌లో కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి హాజరవుతారు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఎంపీ అభ్యర్థుల నామినేషన్ సందర్భంగా గుజరాత్ ముఖ్యమంత్రి తో సహా పలువురు కేంద్ర మంత్రులు హాజరవుతున్నట్లు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి తెలిపారు. విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జయశంకర్, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు పార్లమెంటు సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి తేదీ 24 ఏప్రిల్ 2024 ఉదయం 9 గంటలకు అదిలాబాదులో జరిగే నామినేషన్ ర్యాలీలో పాల్గొంటారు అనంతరం ఆదిలాబాద్ పార్లమెంట్ కు బిజెపి అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న గూడెం నగేష్ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కేంద్ర సమాచార ప్రసార, క్రీడలు యువజన వ్యవహారాల శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ రేపు తేదీ 24 ఏప్రిల్ 2024న హైదరాబాద్ గౌలిగూడ విటోభ దేవాలయం లో ఉదయం 10 గంటలకు దర్శనం చేసుకొని పూజలు నిర్వహిస్తారు. అనంతరం గౌలిగూడ నుండి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించే నామినేషన్ ర్యాలీలో పాల్గొంటారు. ఈ ర్యాలీలో బిజెపి శాసనసభ్యుల రాజాసింగ్, బిజెపి హైదరాబాద్ లోక్ సభ బిజెపి అభ్యర్థి కే మాధవి లత తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈనెల 25న ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ దామి బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ నిజామాబాదులో ఉదయం 11:30 గంటలకు నామినేషన్ ర్యాలీలో పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ తదితరులు పాల్గొంటారు.

**మధ్యాహ్నం మూడు గంటలకు వరంగల్ లో జరిగే సమావేశంలో పాల్గొంటారు.**

ఈనెల 25న గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర బాయ్ పటేల్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి కరీంనగర్ లో ఉదయం 10 గంటలకు జరిగే బిజెపి కరీంనగర్ లోక్ సభ అభ్యర్థి బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ నామినేషన్ ర్యాలీ లో పాల్గొంటారు. అనంతరం అక్కడ జరిగే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 3గంటలకు నాగర్ కర్నూల్ లోక్సభ ర్యాలీలో పాల్గొని అనంతరం బహిరంగ సభలో భూపేంద్ర భాయ్ పటేల్, జి కిషన్ రెడ్డి ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ బిజెపి లోక్సభ అభ్యర్థి భరత్ ప్రసాద్ ఇతర నేతలు పాల్గొంటారు. సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ మరియు సికింద్రాబాద్ లోక్ సభ సంయుక్తంగా నిర్వహించే కార్యక్రమంలో భూపేంద్ర బాయ్ పటేల్ పాల్గొంటారు. ఈనెల 25న జరిగే పెద్దపల్లి బిజెపి లోక్సభ అభ్యర్థి గోమాస శ్రీనివాస్ నామినేషన్ కార్యక్రమంలో బిజెపి శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, శాసనసభ్యులు డాక్టర్ హరీష్ బాబు పాల్గొంటారు.

# మోడీ చొరబాటుదారు వ్యాఖ్యలు పరిశీలిస్తున్నాం

● రాజసాన్‌లో మోడీ వ్యాఖ్యలతో రాజకీయ దుమారం
● పలు పార్టీలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు
● మరోవైపు పార్టీల నడుమ మాటలు.. మంటలు

డిల్లీ: ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీచేసిన చొరబాటుదారు వ్యాఖ్యలపై కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. దానిని తాము పరిశీలిస్తున్నామని ఈసీ వర్గాలు వెల్లడించినట్లు ఓ జాతీయ మీడియా కథనం పేర్కొంది. ఇటీవల రాజస్థాన్లోని బాంస్వాడాలో జరిగిన ర్యాలీలో మోదీ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా పునఃపంపిణీ చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది.
ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువమంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు. మీ ఆస్తులను జప్తు చేసే అధికారం ప్రభుత్వాలకు ఉందా? అర్బన్ నక్సలిజం మనస్తత్వం ఉన్న ఆ పార్టీ నాయకులు మహిళల మంగళ సూత్రాలను కూడా వదలరు. మీ కష్టార్జితం చొరబాటుదారుల పాలవడం మీకు సమ్మతమేనా? అని ప్రధాని ఓటర్లను ప్రశ్నించారు. తన వాదనకు మద్దతుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన వ్యాఖ్యలను ఉదహరించారు. దీనిపై కాంగ్రెస్ సహా ఇతర విపక్ష పార్టీలు మండిపడ్డాయి. తమ మేనిఫెస్టోలో హిందూ-ముస్లిం అని ఎక్కడ ఉందో ప్రధాని చూపాలని హస్తం పార్టీ డిమాండ్ చేసింది. ఏళ్లతరబడి భారత్లో నివసిస్తున్న మైనార్టీలు చొరబాటుదారులా? గతంలో ఏ ప్రధాని కూడా ఇలా మాట్లాడలేదు. మోదీకి ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వాలి అని ప్రముఖ న్యాయవాది కపిల్ సిబల్ అన్నారు. అభిషేక్ మను సింఘ్వి, గుర్దీప్ సప్పల్లతో కూడిన కాంగ్రెస్ ప్రతినిధి బృందం సోమవారం ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్కుమార్తోపాటు కమిషనర్లు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్సింగ్ సంధులను కలిసి ప్రధానితోపాటు భాజపాపై మొత్తం 16 ఫిర్యాదులు అందజేసింది. ఈ క్రమంలోనే ఈసీ వర్గాల నుంచి స్పందన వచ్చింది.

# ఎలాన్ మస్క్ ఓ పొగరుబోతు బిలియనీర్

● బిషప్‌పై దాడి కంటెంట్‌ను తొలగించేందుకు ఎక్స్ నిరాకరణ
● మస్క్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ఆస్ట్రేలియా ప్రధాని ఆల్బనీస్



సిడ్నీ: ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవల చర్చి బిషప్పై జరిగిన కత్తిదాడికి సంబంధించిన పోస్టులను తొలగించాలని సామాజిక మాధ్యమం ఎక్స్ను అక్కడి ఫెడరల్ కోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారం ఇప్పుడు ఆ దేశ ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ ఎక్స్ అధిపతి ఎలాన్ మస్క్ మధ్య మాటల యుద్ధానికి తెరతీసింది. దాడికి సంబంధించిన పోస్టులపై నిషేధం విధించేందుకు అనుమతించాలంటూ ఆస్ట్రేలియా సైబర్ నియంత్రణ సంస్థ ఈ-సేఫ్టీ కమిషనర్ చేసుకున్న విజ్ఞప్తిని సోమవారం ఫెడరల్ కోర్టు అంగీకరించింది. రెండురోజుల పాటు ఆ సంఘటనకు సంబంధించిన కంటెంట్ను నిలువరించాలని ఎక్స్ను ఆదేశించింది. సంఘటనకు సంబంధించిన కొన్ని వీడియోలు కూడా ఉండడం, వాటిపై వివిధ వర్గాల నుంచి కామెంట్లు రావటంతో వాటిని బుధవారం మధ్యాహ్నం వరకు కనిపించకుండా చేయాలని తెలిపింది. దీనికి స్పందించిన సోషల్ మీడియా సంస్థ.. ఆస్ట్రేలియాలోని యూజర్లకు మాత్రమే కంటెంట్ను ఆపేసింది. ఆ దేశం వెలుపల ఉండే యూజర్లకు మాత్రం అవి ఇంకా కనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కంటెంట్ను నియంత్రించాలని చెప్పే అధికారం ప్రభుత్వానికి లేదని తేల్చి చెప్పింది. ఎక్స్ తీరుపై ఆల్బనీస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాకు సామాజిక బాధ్యత కూడా ఉండాల్సిన అవసరం ఉందని హితవు పలికారు.

ఎలాన్ మస్క్ తన ప్లాట్ఫామ్పై హింసాత్మక కంటెంట్ను ఉంచేందుకు పోరాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఈ క్రమంలో మస్క్ను ఆయన పొగరుబోతు బిలియనీర్ అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. తనకు తాను చట్టానికి అతీతుడిగా మస్క్ భావిస్తున్నారని ఆరోపించారు. ఆస్ట్రేలియా ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొనే కంటెంట్ను తొలగించాలని ఆదేశించామని గుర్తుచేశారు. ఆల్బనీస్ స్పందించడం కంటే ముందే కోర్టు ఆదేశాలపై మస్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆస్ట్రేలియా ఈ-సేఫ్టీ కమిషనర్ను ఆ దేశ సెన్సార్షిప్ కమిషనర్ అంటూ ఎద్దేవా చేశారు. హింసాత్మక కంటెంట్ను తొలగించకపోవడం సమంజసం కాదంటూ ఆల్బనీస్ చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. ఎక్స్ను నిజమైన వాక్ స్వాతంత్ర్యానికి వేదికగా ప్రధాని పరోక్షంగా అంగీకరించారని పేర్కొన్నారు.

# గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలి

● టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలి
● చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారితో ఆర్. కృష్ణయ్య బృందం చర్చలు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: గ్రూప్ 1,2,3,4 పోస్టులు పెంచాలని - టీచర్ పోస్టులు 25వేలకు పెంచాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ రోజు ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారితో ఆర్. కృష్ణయ్య బృందం చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల ఉద్యోగాల భర్తీకై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు.. గ్రూప్-1 సర్వీస్ కింద 503 పోస్టులు ప్రకటించారు. కానీ డైరెక్ట్ రికట్మెంట్ కోట పోస్టులు కరెక్టుగా లెక్కిస్తే 1600కు, గ్రూప్-2 సర్వీస్ కింద 783 పోస్టులు భర్తీ చేస్తున్నట్లు ప్రకటించారు. వీటిని కూడా కరెక్టు గా లెక్కిస్తే 2200 లకు, గ్రూప్ పోస్టులు 1383 ప్రకటించారు వాస్తవంగా 3వేలకు పైగా ఉన్నవి, గ్రూప్-4 సర్వీస్ కోటా కింద 8500 పోస్టులు ప్రకటించారు. ఇవి 25 వేలకు పైగా ఉంటాయి. టీచర్ పోస్టులు 11వేలు ప్రకటించారు. రిపోర్ట్ ప్రకారం 25వేల టీచర్ పోస్టులు ఖాళీగా యున్నవని చీఫ్ సెక్రెటరీకి తెలిపారు. ఈ చర్చలలో గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, నందగోపాల్, వేముల రామకృష్ణ, పెరికె సురేశ్, రఘుపతి, చంద్రశేఖర్ గౌడ్, చందు, లింగయ్య, నిఖిల్, జయంతి తదితరులు పాల్గొన్నారు. ఒకే దఫా గ్రూప్ 1-2-3-4 మరియు టీచర్, లెక్చరర్, ప్రొఫెసర్ల పోస్టులు భర్తీ చేస్తున్నందున మెరిట్ అభ్యర్థులు ఈ పోస్టులన్నింటికీ సెలెక్ట్ అవుతారు. అన్ని రకాల 6 -7 కేటగిరీల పోస్టులకు ఒకేసారి సెలెక్ట్ అయితే ఆ అభ్యర్థి ఒకే పోస్టుల ఎంపిక చేసుకుంటారు. మిగతా 5 -6 రకాల పోస్టులు మిగిలిపోతాయి.

ఇప్పుడున్న పద్ధతి ప్రకారం ఇతర అభ్యర్థులకు రాకుండా పోతాయి. ఎందుకంటే వెయిటింగ్ లిస్టు పద్ధతి లేదు. ఆప్షన్ పద్ధతి లేదు. అందుకే ఆప్షన్ పద్ధతి మరియు వెయిటింగ్ లిస్టు కాల పరిమితి ప్రవేశపెట్టి పోస్టుల భర్తీ చేస్తే అందరికీ అవకాశం వస్తుంది. పోస్టులు మిగిలిపోకుండా భర్తీ అవుతాయి. అలాగే టీచర్ పోస్టుల ఈ విషయంలో ప్రభుత్వ పాఠశాలల పోస్టులు, ఎస్సీ/ఎస్టీ/బీసీ/మైనారిటీ గురుకుల పాఠశాల పోస్టులు, ఆదర్శ పాఠశాల పోస్టులు కూడా వేరువేరుగా జరపడంతో మెరిట్ అభ్యర్థులు ఈ మూడు నాలుగు రకాల యాజమాన్యాల పాఠశాలలో మెరిట్ ఉన్న ఒకే అభ్యర్థి సెలెక్ట్ అవుతారు. ఒకే యాజమాన్యం పాఠశాల లో జాయిన్ అవుతారు. సెలెక్ట్ అయిన మిగతా మూడు వృధా అవుతాయి. అందుకే ఆప్షన్ పద్ధతి పెట్టడం, వెయిటింగ్ లిస్ట్ పెట్టడం, అన్ని ఫలితాలు ఒకేసారి ప్రకటించడం లాంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. కొత్త తరాన్ని యువతరాన్ని డైరెక్టు రికట్ మెంట్ ద్వారా ప్రభుత్వ యంత్రాంగంలోకి తీసుకువస్తే సమర్థవంతమైన, అవినీతికి తావులేని పాలన లభిస్తుంది. యువత శక్తి-యుక్తులు సమాజాభివృద్ధికి ఉపయోగించ వచ్చును. యువతను పాలనరంగం లోకి తీసుకువస్తే ఉత్సాహంతో, అంకిత భావంతో నిజాయితీగా పని చేస్తారు. ముఖ్యమంత్రి గారు ఒకే దఫా 2లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడానికి ఆదేశాలు జారీ చేయడం గొప్ప విషయ. ప్రస్తుతం ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చునది ఏమనగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కొందరు డైరెక్టు రికట్ మెంట్ కోటా క్రింద భర్తీ చేయవలిసిన గ్రూప్-1,2,3,,4 సర్వీస్ ఉద్యోగాలను సరిగ్గా పూర్తి స్థాయిలో లెక్కించి గణన చేసి భర్తీ చేయడానికి ప్రతిపాదనలు పంప లేదు. ఎదో నామమాత్రంగా లేక్కిచి ప్రతిపాదనలు పంపారు. కొందరు ఉన్నతాదికారులు డైరెక్టు రికట్ మెంట్ లెక్కించడంలో అన్యాయం చేస్తున్నారు. డైరెక్టు రికట్ మెంట్ కోటా పోస్టులను ప్రమోషన్ల క్రింద భర్తీ చేశారు. గ్రూప్-1 సర్వీస్ కింద గత 10 సంవత్సరాలుగా పోస్టుల భర్తీ చేయలేదు. అలాగే గ్రూప్-2 సర్వీస్ కింద 6 సంవత్సరాలుగా నోటిఫికేషన్ లేదు. గతంలో ఇచ్చిన నోటిఫికేషన్ లో పూర్తి స్థాయి డైరెక్ట్ రికట్మెంట్ కోట భర్తీ చేయకుండా నామమాత్రంగా భర్తీ చేశారు. అందుకే ఈ కింది అంశాలను పరిగణలోకి తీసుకొని డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి.గత 10 సంవత్సరాలుగా గ్రూప్-1 స్థాయి పోస్టులు, గ్రూప్-2 పోస్టులలో ఎంతమంది రిటైర్ అయ్యారు. ఎంతమందికి ప్రమోషన్లు ఇచ్చారు. లెక్కించి భర్తీ చేయాలి. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ 23 జిల్లాలోని వాటిలో 40 శాఖల జిల్లా ఆఫీసులు, తాలూకా ఆఫీసులు ఏర్పడ్డాయి. అలాగే 131 మండలాలు, 30 రెవెన్యూ డివిజినల్ ఆఫీసులు, 76 మున్సిపాలిటిలు, 7 మున్సిపల్ కార్పోరేషన్లు, 25 ృా ఆఫీసులు, 31 పోలీస్ సర్కిల్స్, 7 పోలిస్ కమిషనరేట్లు, 4,383 గ్రామపంచాయతీలు కొత్తగా ఏర్పడ్డాయి.

ఇందులో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-4 సర్వీస్ పోస్టులు పెద్ద ఎత్తున ఏర్పడ్డాయి. కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకు, మండలాలకు మున్సిపాలిటీలకు కొత్త పోస్టులు మంజూరు చేయలేదు. వీటిని వెంటనే మంజూరు చేయాలి. ఇందులో డైరెక్ట్ రికట్మెంట్ కోటా లెక్కించాలి. వాటిలో గ్రూప్- 50 శాతం, గ్రూప్-2 లో 30 నుంచి 40 శాతం డైరెక్ట్ రికట్మెంట్ కోటా కింద ఎన్ని పోస్టులు వస్తాయో పూర్తి స్థాయిలో లెక్కించి భర్తీ చేయాలి.గ్రూప్-4 సర్వీస్ అంటే జూనియర్ అసిస్టెంట్ పోస్టులు గత 25 సం.రాలుగా జిల్లా ఆఫీసులు, క్రింది స్థాయి ఆఫీసుల పోస్టులు భర్తీ చేయడం లేదు. కేవలం సచివాలయం, డైరెక్టరేట్ పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నారు. మిగతా జిల్లా - మండల స్థాయి జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయడం లేదు. చాలా సంవత్సరాల తరువాత ఇటీవల జారీచేసిన గ్రూప్ సర్వీస్ పోస్టులలో జిల్లా పోస్టులు కలిపారు. మొత్తం పోస్టులు తక్కువగా యున్నవి. కావున అన్నీ జిల్లాలలో యున్న ఖాళీలు లెక్కించి భర్తీ చేయాలి. ఇవన్నీ అంశాలను సమగ్రంగా పరిశీలించవలసిన ఆవశ్యకత ఉంది. చీఫ్ సెక్రెటరీ పై అంశాలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# జోగులాంబ అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నా: రేవంత్ రెడ్డి

● అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ చేస్తామని హామీ ● కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ● ఆపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపణ ● పాలమూరు ప్రజలందరం ఏకమై జిల్లాను అభివృద్ధి చేసుకుందామని పిలుపు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తాను జోగులాంబ అమ్మవారి సాక్షిగా మాట ఇస్తున్నానని... పంద్రాగస్ట్ లోగా తాను రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం నాగర్ కర్నూలులోని బిజినేపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా ఆపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాలమూరు ప్రజలందరం ఏకమై జిల్లాను అభివృాఎద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని తాము తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. పాలమూరును బంగారం నేలగా మార్చుకునే అవకాశం మనకు వచ్చిందన్నారు. అగస్ట్ 15వ తేదీలోపు రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తారా? అని అంటున్నారని... కానీ తప్పకుండా రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. దేశానికే ఆదర్శవంతమైన నాయకులను పాలమూరు గడ్డ ఇచ్చిందన్నారు.

## తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్‌పై ఈసీకి బీజేపీ నేతల ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్పై బీజేపీ నేతలు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. హైదరాబాద్లోని సీఈవో వికాస్ రాజ్కు బీజేపీ నేత ప్రేమేందర్ రెడ్డి కలిసి ఫిర్యాదు లేఖను అందించారు.
అసెంబ్లీ స్పీకర్గా ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారని ఈసీ దృాఎష్టికి తీసుకువెళ్లారు. స్పీకర్ ప్రచారం చేసిన ఆడియో, వీడియో రికార్డింగులను సీఈవో వికాస్ రాజ్కు అందించినట్లు బీజేపీ నేత... మీడియాకు తెలిపారు. లోక్ సభ కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మరోసారి కవిత
# జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు



ఢిల్లీ బ్యూరో, ప్రతినిధి: ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి షాక్ తగిలింది. ఆమె జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ) మరో 14 రోజులు పొడిగించింది. మంగళవారంతో ఆమె కస్టడీ ముగియగా.. ఈడీ, సీబీఐ అధికారులు ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరు పరిచారు. కస్టడీ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో న్యాయస్థానం అందుకు అంగీకరించింది. మే 7 వరకూ కవితకు కస్టడీ పొడిగిస్తూ న్యాయమూర్తి జస్టిస్ కావేరీ బవేజా తీర్పు వెలువరించారు. అటు, ఇదే కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సైతం మే 7 వరకూ న్యాయస్థానం కస్టడీ పొడిగించింది. దీంతో అప్పటివరకూ వీరిద్దరూ తీహార్ జైలులోనే ఉండనున్నారు.

**'60 రోజుల్లో చార్జ్ షీట్'**

కవిత బయటకు వస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని.. కేసు విచారణ పురోగతిపైనా ప్రభావం ఉంటుందని ఈడీ తరపు న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఆమె అరెస్ట్ చట్టబద్ధంగానే జరిగిందని కోర్టుకు వివరించారు. మరోవైపు, కవితకు కస్టడీ పొడిగింపు అవసరం లేదని, ఈడీ కొత్తగా ఏ అంశాలను జత చేయలేదని ఆమె తరపు న్యాయవాది రాణా తెలిపారు. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజు నుంచి ఆరోపిస్తున్నారని.. కొత్తగా ఏమీ చెప్పడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, కేసు దర్యాప్తునకు సంబంధించి వివరాలను ఈడీ కోర్టుకు అందజేసింది.

60 రోజుల్లో కవిత అరెస్ట్ పై చార్జ్ షీట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపింది. లిక్కర్ స్కాం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైలులో కవిత ఉన్నారు. మళ్లీ ఏప్రిల్ 11న సీబీఐ కూడా అదే కేసులో ఆమెను అరెస్టు చేసింది. ప్రశ్నించిన అనంతరం కోర్టులో హాజరు పరచగా కస్టడీ విధించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్లో ఉన్నారు. మంగళవారంతో జ్యుడీషియల్ కస్టడీ ముగియగా ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు ఆమెకు కస్టడీ పొడిగిస్తూ తీర్పు ఇచ్చింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. దీనిపై ఆమె బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా మే 2న తీర్పు వెల్లడి కానుంది.

# ప్రజాసేవకే రాజకీయం చేయాలి

● జై శ్రీరామ్ అనే మాట ఆత్మవిశ్వాసాన్ని నింపుతుంది ● విశ్వకర్మలు మేధా సంపత్తికి త్యాగానికి మారుపేరు
● విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనంలో మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రజా సేవ కోసమే రాజకీయాలు చేయాలని, విశ్వకర్మలు మేధాసంపదకి త్యాగానికి మారుపేరని మల్కాజిగిరి బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం జరిగిన విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేదా సంపత్తికి, త్యాగానికి మారుపేరు విశ్వకర్మలు. మోదీ అండదండలతో మల్కాజ్ గిరి నియోజకవర్గం సమగ్ర అభివృాఎద్ధి చేస్తా అని హామీ ఇస్తున్నట్లు ప్రకటించారు. వ్యాపారం చేసుకోవడానికో, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికో అయితే రాజకీయాలు అవసరం లేదన్నారు. ప్రజాసేవకే రాజకీయం చేయాలన్నారు. ఢిల్లీలో ఉన్న బీజేపీని ఇక్కడ కూడా గెలిపించుకుంటే ఐటీ హబ్, ఉద్యోగావకాశాలు, అభివృాఎద్ధి జరుగుతుందన్నారు. రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు. వచ్చేది లేదు, ఇచ్చేది లేదు అని హామీలు ఇచ్చారు. 2 లక్షల రుణమాఫీ చేస్తా అంటున్నాడు ఇంపాజిబుల్ అని నేను అంటున్నా.. అమ్మతోడు నన్ను నమ్మండి అని రేవంత్ అంటున్నారు నమ్ముతాం సరే.. నువ్వే కద లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఖాళీబిందెలు ఉన్నాయన్నది మరి ఎలా చేస్తావు. మహిళలకు 2500 ఎలా ఇస్తావు. పెన్షన్ 4 వేలు ఎలా చేస్తావు. ఆటో డ్రైవర్లు, కూలీలకు 12 వేలు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. 500 బోనస్ ఎలా ఇస్తావు. 4 నెలల్లో పంటలు ఎండిపోయాయని, క్వాలిటీ కరెంటు లేదు, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో కమీషన్ ఇస్తే తప్ప బిల్లులు రావడం లేదన్నారు.

మోదీకి ఎందుకు ఓటు వేయాలని అడుగుతున్నారు. అమెరికా సెనేట్ లో జై మోదీ అని జేజేలు కొట్టించుకున్న నాయకుడు మోదీ. యుద్ధం ఆపి ఉక్రెయిన్ నుండి మనపిల్లల్ని తెప్పించారు. కశ్మీర్లో బుల్లెట్ల గాయాలు లేవు. లాల్ చౌక్ లో త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగురుతుందని, భారతదేశంలో భద్రతకు భరోసా ఇచ్చారు. 17 వృాఎత్తులు చేసేవారికి విశ్వకర్మల కోసం ఒక స్కీం తీసుకువచ్చిన ఘనత మోదీది కొనియాడారు. బంగారానికి మెరుగుపట్టే సైనైడ్ మింగి చనిపోయిన విశ్వకర్మలు ఎంతో మంది. వారి కన్నీలు తుడవడానికే విశ్వకర్మ పథకం. జై శ్రీరాం అన్నం పెడతాదా అని అవమానంగా మాట్లాడుతున్నారు. జై శ్రీరాం ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందన్నారు. ఈ సందర్భంగా మల్కాజ్ గిరి నియోజకవర్గంలో తనకు విశ్వకర్మలు పెద్ద ఎత్తున ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. విశ్వకర్మ ఆత్మీయ సమ్మేళనంలో మేదాసంపత్తికి, త్యాగానికి మారుపేరు విశ్వకర్మలు. మోదీగారి అండదండలతో మలకాజిగిరిని సమగ్ర అభివృాఎద్ధి చేస్తా అని హామీ ఇస్తున్నా. వ్యాపారం చేసుకోవడానికో, రియల్ ఎస్టేట్ చేసుకోవడానికో అయితే రాజకీయాలు అవసరం లేదు. ప్రజాసేవకే రాజకీయం చేయాలి. ఢిల్లీలో ఉన్న బీజేపీని ఇక్కడ కూడా గెలిపించుకుంటే ఐటీ హబ్, ఉద్యోగావకాశాలు, అభివృాఎద్ధి జరుగుతుంది. రేవంత్ రెడ్డి అనేక హామీలు ఇచ్చారు. వచ్చేది లేదు, ఇచ్చేది లేదు అని హామీలు ఇచ్చారు. 2 లక్షల రుణమాఫీ చేస్తా అంటున్నాడు ఇంపాజిబుల్ అని నేను అంటున్నా.. అమ్మతోడు నన్ను నమ్మండి అని రేవంత్ అంటున్నారు నమ్ముతాం సరే.. నువ్వే కద లంకెబిందెలు ఉన్నాయని వస్తే ఖాళీబిందెలు ఉన్నాయన్నది మరి ఎలా చేస్తావు. మహిళలకు 2500 ఎలా ఇస్తావు.

పెన్షన్ 4 వేలు ఎలా చేస్తావు. ఆటో డ్రైవర్లు, కూలీలకు 12 వేలు ఎలా ఇస్తావు. 500 బోనస్ ఎలా ఇస్తావు. 4 నెలల్లో.. పంటలు ఎండిపోయాయి. క్వాలిటీ కరెంటు లేదు. ఫైనాన్స్ డిపార్ట్మెంట్ లో కమీషన్ ఇస్తే తప్ప బిల్లులు రావడం లేదు. మోదీకి ఎందుకు ఓటు వేయాలని అడుగుతున్నారు.. అమెరికా సెనేట్ లో జై మోదీ అని జేజేలు కొట్టించుకున్న నాయకుడు మోదీ. యుద్ధం ఆపి ఉక్రెయిన్ నుండి మనపిల్లల్ని తెప్పించారు. కశ్మీర్లో బుల్లెట్ల గాయాలు లేవు. లాల్ చౌక్ లో త్రివర్ణ పతాకం సగర్వంగా ఎగురుతుంది. భారతదేశంలో భద్రతకు భరోసా ఇచ్చారు. 17 వృాఎత్తులు చేసేవారికి విశ్వకర్మల కోసం ఒక స్కీం తీసుకువచ్చిన ఘనత మోదీ గారిది. బంగారానికి మెరుగుపట్టే సైనైడ్ మింగి చనిపోయిన విశ్వకర్మలు ఎంతో మంది. వారి కన్నీలు తుడవడానికే విశ్వకర్మ పథకం. జైశ్రీరాం అన్నం పెడతాదా అని అవమానంగా మాట్లాడుతున్నారు.

# కేంద్రం నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి

● మెదక్‌లో కేంద్రం నిధులతో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమా ● 48 గంటలు సమయం ఇస్తున్న దమ్ముంటే రావాలని సీఎం రేవంత్ రెడ్డికి సవాల్ ● మెదక్‌లో జరిగిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మాట్లాడారు ● కేంద్రం మంజూరు చేసిన నిధులను బుక్ రూపంలో తయారుచేసిన ప్రతుల విడుదల ● సీఎం రేవంత్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ప్రజలను పంపిస్తాం ● మెదక్ బిజెపి అభ్యర్థి ఎం రఘునందన్ రావు



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్ర అభివృాఎద్ధి చేశారని మెదక్ బిజెపి అభ్యర్థి ఏం రఘునందన్ రావు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దుబ్బాక నియోజకవర్గానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులపై రూపొందిన పుస్తకాన్ని హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మెదక్ లోక్ సభ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు బుక్ విడుదల చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులకు సంబంధించిన బుక్కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి పోస్టులో పంపించనున్నట్లు వెల్లడించారు. డబుల్ బెడ్రూం ఇళ్లు, రోడ్లు, ఉపాధి నిధులకు సంబంధించిన వివరాలను పుస్తకంలో పొందుపర్చినట్లు రఘునందన్ రావు తెలిపారు. పల్లె ప్రకృాఎతి వనాలకు రూ.4.23 లక్షల చొప్పున అందించినట్లు వెల్లడి. రైతు వేదికలకు రూ.10 లక్షల చొప్పున నిధులు, వైకుంఠదామాలకు రూ.11.13 లక్షల చొప్పున, దుబ్బాక స్థానంలోనే ఉపాధి కూలీలకు రూ.230 కోట్ల నిధులు, డంప్ యార్డులకు రూ.2.5 లక్షల చొప్పున అందించినట్లు రఘునందన్ రావు తెలిపారు. మూడు రోజుల క్రితం మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి వచ్చి ఉత్తర కుమార ప్రగల్భాలు, ఉద్దెర మాటలు మాట్లాడారు..ఒక దొర గడీల నుంచి వచ్చిన వ్యక్తి భారతీయ జనతా పార్టీ నుంచి పోటీ చేస్తున్నారంటూ రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు.

నా స్వగ్రామం బొప్పాపూర్ గ్రామం. మా అమ్మానాన్న పేరు మీద ఉన్న గడీని రేవంత్ రెడ్డి పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఇంకో 48 గంటల సమయం తీసుకొని రేవంత్ రెడ్డి వస్తారా, మీ ప్రతినిధిగా ఎవరినైనా పంపిస్తారా..?? రఘునందన్ రావు గడీని మీ పేరు మీద రాసిస్తానని అన్నారు. మెదక్ జిల్లాకు మోదీ ప్రభుత్వం ఏం చేయలేదని రేవంత్ రెడ్డి అంటున్నారు. బీహెచ్ఈఎల్ ని ఇందిరమ్మ తీసుకొచ్చిందని చెప్పారు. 1964లో బీహెచ్ఈఎల్, 1970లో బీడీఎల్, 1972లో ఇక్రిసాట్ వస్తే ఇందిరమ్మ 1980లో మెదక్ నుండి గెలిచిందన్నారు. మెదక్ పార్లమెంటు నియోజకవర్గానికి నరేంద్రమోదీ చేసిన అభివృాఎద్ధి పనులను బుక్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డికి పంపిస్తున్నా. ప్రతీ పథకం కింద వచ్చిన లబ్ధిదారులను, ఇచ్చిన డబ్బులకు లెక్కలతో సహా పంపిస్తున్నా. మెదక్ పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలకు మోదీ ప్రభుత్వం ఇచ్చిన డబ్బులను మొత్తం సీఎం రేవంత్ రెడ్డికి ఇస్తున్నట్లు తెలిపారు. అవసరమైతే కొడంగల్ నియోజకవర్గానికి మోదీ ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా లెక్కలతో సహా ఇంకో పుస్తకం పంపిస్తాం. బ్యాంకులను జాతీయాకరణ చేసి 40ఏండ్లు పేదవారు బ్యాంకు మెట్లు ఎక్కకుండ చేసిన ఘనత చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రూపాయి లేకుండా జన్ ధన్ ఖాతాలు ఇచ్చిన ఘనత మోదీ ప్రభుత్వానిది. ఇప్పటివరకు 30 కోట్ల కొత్త జన్ ధన్ ఖాతాలకు పేద ప్రజలకు ఇచ్చినం అని అన్నారు. గెలిచిన ఒక్క ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కూడా రేవంత్ రెడ్డి మంత్రి పదవి ఇవ్వలేదు. ఈటల రాజేందర్ ను పార్టీ నుండి బయటకు పంపిన తర్వాత బీసీ బిడ్డకు కేసీఆర్ మంత్రి పదవి ఇవ్వలేదు..కాంగ్రెస్ పార్టీకి దేశంలో 40సీట్లు రావని సర్వే సంస్థలే చెబుతున్నాయి. అహంకారపూరిత మాటలు మాట్లాడొద్దని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నాం. బాధ్యతాయుతంగా మాట్లాడాలి. రేవంత్ రెడ్డి తీరు కూడా కేసీఆర్ లాగానే ఓడ దాటేదాక ఓడ మల్లన్న..ఓడ దాటిన తర్వాత బోడ మల్లన్న మాదిరి. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒక్కటే. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పొరపాటున కూడా అధికారంలోకి రాదు. యువకులను పక్కకు పెట్టి, 80 ఏండ్లు దాటిన వాళ్లను పార్టీ అధ్యక్షులను చేసిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీని నడిపించినన్ని రోజులు ఆ పార్టీకి మూడంకెల డిజిట్ సీట్లు రావు అని అన్నారు.

## అనూహ్యంగా రఘురాం రెడ్డికి ఖమ్మం సీటు

● డిప్యూటీ సీఎం భట్టి, ఇద్దరు మంత్రుల ప్రతిపాదనలు పక్కకు
● ఫలించని ముఖ్యనేతల రాజకీయ ఎత్తుగడలు, లాబీయింగులు
● రాజకీయ పలుకుబడి ఆర్థికంగా బలవంతుడు కావటంతో రాఘురాంకి టిక్కెట్
● ఇప్పటికే నామినేషన్ దాఖలు చేసిన రామసహాయం రఘురామి రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: ఏకంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రంగంలోకి దిగి తన భార్య నందిని కోసం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు తన కొడుకు యుగంధర్ కోసం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సొదరుడు ప్రసాద్ రెడ్డి కోసం... అంతేనా పార్టీ సీనియర్ మండవ వెంకటేశ్వరరావు, ఆ తర్వాత రాయల నాగేశ్వరరావు పేరు అంతకంటే ముందు పార్టీ కురువృా ఎద్ధుడు వీహెచ్ హన్మంత రావుతో పాటు పలువురు సీనియర్లు ఆశించిన ఖమ్మం లోక్సభ సీటు ఎవరూ ఊహించని రీతిలో రామసహాయం రఘురాం రెడ్డి పేరు ఖరారైంది!. ఇక అధికారిక ప్రకటన రావడమే తరువాయి. రాజకీయ ఎత్తుగడలు, లాబీయింగ్లు చేసినప్పటికీ.. పార్టీలో ముఖ్య నాయకులు పోటీ పడ్డప్పటికీ అందరినీ కాదని రాఘురామి రెడ్డి పేరు కాంగ్రెస్ హైకమాండ్ ఫైనల్ చేసింది. పార్టీకి అత్యంత బలమున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకు సంబంధించిన వ్యవహారం, పార్టీలో ముఖ్య నాయకుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న ఖమ్మం సీటు పంచాయితీని కాంగ్రెస్ ఎంతో జాగ్రత్తగా డీల్ చేసింది. నామినేషన్ల పర్వం కొనసాగుతున్నప్పటికీ ఈ సీటు విషయంలో చాలా ఆలస్యమయ్యింది. ఆఖరికి కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే రంగంలోకి దిగి రాహుల్ గాంధీకి రెండు పేర్లను సిఫార్స్ చేశారు. దీనిలో ఒక పేరుని రాహుల్ ఎంపిక చేయడంతో ఖమ్మ ం సస్పెన్స్ వీడినట్టు తెలుస్తోంది.

**ఎవరీ రఘురామి రెడ్డి?:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వియ్యంకుడే రఘురామి రెడ్డి. అంతేకాదు తెలుగు సినీ హీరో విక్టరీ వెంకటేశ్ కూడా ఈయనకు వియ్యంకుడే. ఖమ్మం లోక్సభ స్థానాన్ని ఆనుకొని ఉన్న మహబూబాబాద్ లోక్సభ స్థానానికి రఘురామి రెడ్డి తండ్రి సురేందర్ రెడ్డి ఏకంగా నాలుగుసార్లు ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు. దీంతో ఆయనకు రాజకీయ పలుకుబడి గట్టిగానే ఉంది. ఆర్థికంగా ఆయన బలవంతుడే కావడంతో కాంగ్రెస్ పార్టీ ఆయనవైపు మొగ్గుచూపింది. తన సొదరుడు ప్రసాద్ రెడ్డికి కాకుంటే వియ్యంకుడు రఘురామి రెడ్డికి ఇవ్వాలంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎత్తుగడలు వేశారనే చర్చ కూడా రాజకీయ వర్గాల్లో వినిపించింది. పొంగులేటి కుటుంబసభ్యులకు టికెట్ రాకుండా సీఎం రేవంతడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రయత్నించినట్టు కూడా కథనాలు వెలువడ్డాయి. ఏదేమైనప్పటికీ చివరి రఘురామి రెడ్డి పేరు మాత్రం ఖరారయ్యింది.

కాగా ఏకంగా ముగ్గురు మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావడంతో ఖమ్మం సీటును ఆలస్యంగా ప్రకటించినా ఏమీ కాదనే ఉద్దేశ్యంతో పార్టీ ఈ సీటు అభ్యర్థి విషయంలో ఆలస్యం చేసినట్టు రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**రఘురామి రెడ్డి నామినేషన్ దాఖలు:** ఖమ్మం లోక్సభ స్థానం నుంచి రామసహాయం రఘురామి రెడ్డి నామినేషన్ సోమవారమే దాఖలైంది. ఆయన తరవున చెందిన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను ఆయన అనుచరులు మద్దినేని స్వర్ణ కుమారి, నిరంజన్ రెడ్డి, బొర్రా రాజశేఖర్, నూకల నరేష్ రెడ్డి, డాక్టర్ కోట రాంబాబు, రామ్మూర్తి నాయక్, ఎండీ ముస్తఫా, మలీదు జగన్, జొన్నలగడ్డ రవి, రమేశ్లు దాఖలు చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

# పీజేఆర్ హయాంలోనే అభివృద్ధి

● కాంగ్రెస్‌కు పీజేఆర్ కుటుంబానికి అనుబంధం ● పీజేఆర్ అభిమానులంతా పట్నం సునీత మహేందర్ రెడ్డికి మద్దతు ● సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
● సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు పిజేఆర్ తనయ విజయ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: దివంగత నేత పి జనార్దన్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ నగరం ఎంతగానో అభివృాఎద్ధి చెందిందని పిజెఆర్ కుమార్తె కాంగ్రెస్ నాయకురాలు విజయ రెడ్డి స్పష్టం చేశారు. ఎంపీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ ప్రచారాన్ని నిర్వహించారు. ఆసియాలోని అతిపెద్ద కాలనీగా పేరుంది నాకు కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో రోడ్ నెంబర్ 1,2,3,4,5 తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహించి కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అనూష స్పందన లభించింది. ఒకవైపు మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మరోవైపు దివంగత నేత పిజేఆర్ కుమార్తె విజయ రెడ్డిలు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మల్కాజ్ గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళా సమస్యలను పరిష్కరించే ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేసే ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిందని త్వరలో జరగబోయే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తనకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి కోరారు. పిజెఆర్ కుమార్తె సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు విజయ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలో ఉన్న కూకట్ పల్లి నియోజకవర్గంగా అవతరించిందన్నారు. పీజేఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాల హాయంలో ఈ ప్రాంతం ఎంతగానో అభివృాఎద్ధి చేశారని గుర్తు చేశారు. త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సునీత మహేందర్ రెడ్డిని భారీ ఆదికెంతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో. పాల్గొన్న వారు పిసిసి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, అద్యక్షులు తూము వేణు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రతాపరెడ్డి, బషీర్ ,మోయిస్ , సంజీవరావు, మేకల మైకల, సునీల్ యాదవ్, గొట్టిముక్కల దేశాలు , మొక్కల వెంకట్, భీమ్రావు, ప్రవీణ్ ,అరవింద్ రెడ్డి, కృాఎష్ణ రాజ్ పుత్, మారుతి, అప్పారావు, ర్ష్మ, సంధ్యారాణి, మనీ, వాణి తదితరులు పాల్గొన్నారు.

## అరుణమ్మా...
# నాకు శత్రువులు లేరు

● డీకే అరుణపై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి
● డీకే అరుణ శత్రువు చేతిలో చురకత్తియై పాలమూరు ప్రజల కడుపులో పొడుస్తున్నారు ● మేమూ హిందువులమే... దేవుడు గుడిలో ఉండాలి...
● భక్తి గుండెల్లో ఉండాలన్న ముఖ్యమంత్రి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉమ్మడి పాలమూరు జిల్లాలో తనకు శత్రువులు ప్రత్యర్థులు ఎవరూ లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మారుమూల కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. మన దెబ్బకు కేసీఆర్ ఫామ్హౌస్లో పడుకోకుండా ప్రజల్లోకి వెళుతున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీని దొంగ దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు. డీకే అరుణ మనకు కృాఎష్ణా జలాలు రాకుండా అడ్డుకున్నారని, డబుల్ రోడ్డు వేయలేదని, మక్తల్ ఎత్తిపోతలకు అడ్డుపడ్డారని విమర్శించారు. డీకే అరుణ శత్రువు చేతిలో చురకత్తి పాలమూరు ప్రజల కడుపులో పొడుస్తున్నారన్నారు. ఈ అయిదేళ్లు పాలమూరు ప్రజలు అండగా నిలబడితే అభివృాఎద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. ఇప్పుడు మనం సంతకం పెట్టే స్థితిలో ఉన్నామన్నారు. బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం.. ఏ పార్టీ వారైనా పాలమూరు ప్రజలు తనకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలను, జెండాలను పక్కన పెట్టి అభివృాఎద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.
అమ్మా తల్లీ... డీకే అరుణమ్మ... నేనేదో నిన్ను అవమానించానని అంటున్నావ్... కానీ నీకు, నాకు మధ్య పోటీ ఏమిటి? అని నిలదీశారు. గద్వాలలోనే ఓడిపోయిన నీకు, నాకు పోటీయా? అన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉండి పాలమూరుకు ఏం చేశావో చెప్పాలన్నారు. కనీసం ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మేం చేసుకుందామని అనుకుంటే మోదీ చేతిలో మళ్లీ కత్తివై అడ్డుకునే ప్రయత్నాలు చేయడం ఏమిటి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ చేతిలో చురకత్తిలా ఎందుకు మారావో చెప్పాలన్నారు. నీ మీద నాకు అసూయ, కోపం, ద్వేషం లేవన్నారు. అమ్మా తల్లీ... నేను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని... నాకు ఈ జిల్లాలో శత్రువులెవరూ లేరు అని సీఎం పేర్కొన్నారు. పాలమూరుకు ముఖ్యమంత్రి పదవి లేకలేక వచ్చిన అవకాశమని వందేళ్లయినా మళ్లీ ఇలాంటి అవకాశం రాదని, కాబట్టి అభివృాఎద్ధికి సహకరించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ దొంగ దెబ్బ తీయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. మేం కూడా హిందువులమే... పూజలు చేసేవాళ్లమే... కానీ దేవుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలని బీజేపీకి చురక అంటించారు. బజారుకెళితేనే భక్తి కాదని హితవు పలికారు. ఇతరులను గౌరవించాలన్నారు. హిందూమతంలోనే మతసామరస్యం పరమతసహనం వున్నాయని గుర్తించాలన్నారు. ఊళ్లలో పీర్లపండుగ చేసేది కూడా మతసామరస్యం పాటించే హిందువులేనన్నారు. బీజేపీ ఈ పదేళ్లలో ఏమీ చేయలేదని చెప్పుకోవడానికి ఏమీ లేకనే మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

## చేనేతల కష్టాలు వింటే
# గుండె బరువెక్కుతుంది

● రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టండి
● చేనేతల వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు
● హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెల్లించిపోతుందని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే వాడి కౌశిక్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం జమ్మికుంట లోని చేనేత సొసైటీ పర్యవేక్షణలో భాగంగా ఆయన మాట్లాడారు. జమ్మికుంట లోని చేనేత సంబంధించి సొసైటీ పర్యవేక్షణకు వస్తే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజరాబాద్ నియోజకవర్గం లో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు 6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు.
ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృాఎష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.
చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు తోపాటు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు
నాయకులు పాల్గొన్నారు.

## మోడీ హయాంలో అదానీ,
## అంబానీ సంపద పెరిగింది: కోదండరాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రధాని నరేంద్ర మోదీ హయాంలో ప్రజల సంపద ఏమో కానీ అదానీ, అంబానీ సంపద మాత్రం పెరిగిందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూలులోని బిజినేపల్లిలో నిర్వహించిన కాంగ్రెస్ జనజాతర సభలో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలిచాకే తెలంగాణలో ప్రజాపాలన వచ్చిందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒక్కటేనని విమర్శించారు.






## ఏపి ఎన్నికలలో
# ఫ్యామిలీ ప్యాకేజ్‌లు

### ఒక్కరికే అంటూనే సీట్లు కేటాయింపులు
### తగ్గేదే లేదన్నట్లు అభ్యర్థులుగా ప్రకటనలు



## చంద్రబాబు కుటుంబం

చంద్రబాబు కుప్పం నుంచి పోటీలో ఉండగా, ఆతని కుమారుడు లోకేశ్ మంగళగిరి నుంచి , తన బావమరిది నందమూరి బాలకృష్ణ హిందూపురం అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగగా విశాఖ ఎంపీ స్థానానికి లోకేశ్ తోడల్లుడు, బాలకృష్ణ రెండో అల్లుడు భరత్ పోటీలో దిగారు.





## బాలనాగిరెడ్డి కుటుంబానికీ మూడు

సోదరులైన వై.బాలనాగిరెడ్డి, వై.వెంకట్రామరెడ్డి, వై.సాయిప్రసాద్‌రెడ్డి మంత్రాలయం, గుంతకల్లు, ఆదోని నుంచి పోటీ చేయనున్నారు




## ధర్మాన సోదరులు

శ్రీకాకుళం అసెంబ్లీ స్థానంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, అదే జిల్లా నరసన్నపేట నుంచి ఆయన సోదరుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ పోటీ చేస్తున్నారు.



## జగన్ ఫ్యామిలీ నుంచి

కడప జిల్లా పులివెందుల నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పోటీ చేస్తుంటే.. ఆయన మేనమామ పి.రవీంద్రనాథరెడ్డి కమలాపురం నుంచి.. సీఎం సోదరుడు వైఎస్ అవినాశ్‌రెడ్డి కడప లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు.





## పెద్దిరెడ్డి కుటుంబానికి మూడు

మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నుంచి ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి రాజంపేట లోక్‌సభ నియోజకర్గం నుంచి నిలబడనుండగా ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లె నుంచి పోటీ చేస్ఉన్నారు.



## అంబటి సోదరులు

పల్నాడు జిల్లా సత్తెనపల్లి నుంచి మంత్రి అంబటి రాంబాబు మళ్లీ పోటీ చేస్తుండగా.. ఆయన సోదరుడు అంబటి మురళి గుంటూరు జిల్లా పొన్నూరు నుంచి బరిలోకి దిగుతున్నారు.





## ఆదిమూలపు అన్నదమ్ములు

ప్రకా శం జిల్లా కొండపి (ఎస్సీ) నుంచి ఆదిమూలపు సురేష్ పోటీచేస్తుండగా..ఆయన సోదరుడు ఆదిమూలపు సతీశ్ కర్నూలు జిల్లా కోడుమూరు (ఎస్సీ) స్థానం నుంచి బరిలోకి దిగుతున్నారు






## బొత్స కుటుంబం జాక్‌పాట్





మంత్రి బొత్స సత్యనారాయణ కుటుంబానికి జాక్‌పాట్ తగిలింది. విజయనగరం జిల్లా చీపురుపల్లి అసెంబ్లీ స్థానం నుంచి ఆయన, గజపతినగరంలో ఆయన సోదరుడు బొత్స అప్పలనర్సయ్య, నెల్లిమర్లలో ఆయన సమీప బంధువు బడ్డుకొండ అప్పలనాయుడు పోటీ చేస్తుండగా.. విశాఖ లోక్‌సభ స్థానం నుంచి బొత్స భార్య ఝాన్సీలక్ష్మి బరిలోకి దిగుతున్నారు..



## తండ్రీ కొడుకులకు

చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ టికెట్ లభించగా, ఆయన కుమారుడు మోహిత్‌రెడ్డికి చంద్రగిరి నియోజకవర్గ సీటు దక్కింది.





## కారుమూరి కుటుంబంలో

కారుమూరి నాగేశ్వరరావు తణుకు శాసనసభ స్థానం నుంచి, ఆయన కుమారుడు కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్ ఏలూరు లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలవనున్నారు.





## బాబాయ్ అబ్బాయ్



మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు నుంచి, ఆయన బాబాయ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి ఉదయగిరి నుంచి పోటీ చేస్తున్నారు.



## కేతిరెడ్డి ఇంటిలో...

బాబాయ్, అబ్బాయ్‌లు కేతిరెడ్డి పెద్దారెడ్డి, కేతిరెడ్డి వెంకట్రావి ంరెడ్డిలకు తాడిపత్రి, ధర్మవరం టికెట్లు లభించాయి.





# నా రిటైర్మెంట్ నిర్ణయంతో ప్రశాంతంగా ఉన్నాను

కోల్కతా నైట్ రైడర్స్ స్టార్ స్పిన్నర్ సునీల్ నరైన్ సూపర్ ఫామ్లో ఉన్నాడు. బంతితో పాటు బ్యాటుతోనే అదరగొడుతున్నాడు. ఈ సీజన్లో ఏడు మ్యాచ్లు ఆడిన నరైన్ 40 సగటుతో 286 పరుగులు చేశాడు. అత్యధిక పరుగులు చేసిన జాబితాలో ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. ఇక బంతితోనూ నరైన్ సత్తాచాటాడు. ఏడు మ్యాచ్లో తొమ్మిది వికెట్లు పడగొట్టాడు. కేకేఆర్కు మెంటార్గా గంభీర్ బాధ్యతలు అందుకోవడం నరైన్కు కలిసొచ్చింది. నరైన్ తిరిగి ఓపెనర్గా బరిలోకి దిగుతున్నాడు. రాజస్థాన్ రాయల్స్పై 56 బంతుల్లో 109 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్పై 39 బంతుల్లో 85 పరుగులు సాధించాడు. దీంతో మరో నెల రోజుల్లో జరగనున్న టీ20 వరల్డ్ కప్లో వెస్టిండీస్ జట్టులో నరైన్ను ఎంపిక చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. మరోవైపు తన రిటైర్మెంట్ను వెనక్కి తీసుకోవాలని నరైన్కు విజ్ఞప్తులు మొదలయ్యాయి.

దీనిపై తాజాగా సునీల్ నరైన్ స్పందించాడు. ప్రస్తుతం తాను ప్రశాంతంగా ఉన్నానని, తిరిగి అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టలేనని చెప్పాడు. తమ ఆటగాళ్లపై నమ్మకం ఉందని, స్వదేశంలో జరిగే వరల్డ్ కప్ను వెస్టిండీస్ గెలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశాడు. "రిటైర్మెంట్ వెనక్కి తీసుకుని రాబోయే టీ20 ప్రపంచకప్లో పాల్గొనాలని ప్రజలు కోరుతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. అయితే నా రిటైర్మెంట్ నిర్ణయంతో ప్రశాంతంగా ఉన్నాను. నిరాశ చెందాలనుకోవట్లేదు.

ఆ తలుపులు మూసివేశాం" "వెస్టిండీస్ తరపున జూన్లో బరిలోకి దిగుతున్న ఆటగాళ్లకు నా మద్దతు ఉంటుంది. గత కొన్ని నెలలుగా ఎంతో శ్రమిస్తున్న వాళ్లు.. మా అద్భుతమైన అభిమానుల కోసం మరో టైటిల్ను అందించడానికి అర్హులని భావిస్తున్నా. ఆల్ ది బెస్ట్" అని నరైన్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నాడు. జూన్ 2వ తేదీ నుంచి టీ20 వరల్డ్ కప్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ మెగాటోర్నీకి అమెరికా, వెస్టిండీస్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. అమెరికాలో గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు, మిగిలిన మ్యాచ్లన్నీ కరేబియన్ దీవుల్లో జరగనున్నాయి.

## హార్దిక్ పాండ్యా చెత్త కెప్టెన్సీనే
# ముంబై ఇండియన్స్ కొంపముంచింది



ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాపై టీమిండియా మాజీ క్రికెటర్, బెంగాల్ క్రీడా మంత్రి మనోజ్ తివారీ ఆగ్రహం వ్యక్తం చేశాడు. హార్దిక్ పాండ్యా చెత్త కెప్టెన్సీ కారణంగా ముంబై ఇండియన్స్ ఓటమిపాలవుతుందని అభిప్రాయపడ్డాడు. అతని చెత్త కెప్టెన్సీ ఇలానే కొనసాగితే ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ కూడా చేరదని హెచ్చరించాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా రాజస్థాన్ రాయల్స్తో సోమవారం జరిగిన మ్యాచ్లో ముంబై ఇండియన్స్ 9 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ ఫలితంపై మాట్లాడిన మనోజ్ తివారీ హార్దిక్ పాండ్యా కెప్టెన్సీపై విమర్శలు గుప్పించాడు. తొలి ఓవర్ను జస్ప్రీత్ బుమ్రాతో వేయించుకుండా హార్దిక్ వేయడాన్ని తప్పుబట్టాడు. బుమ్రాకు ఇచ్చి ఉంటే కొత్త బంతితో స్వింగ్ చేసి వికెట్ తీసేవాడని తెలిపాడు. 'హార్దిక్ పాండ్యా చెత్త కెప్టెన్సీ ఇలానే కొనసాగితే ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరకుండా ఇంటిదారి పడుతోంది. గతంలో ముంబై ఇండియన్స్ ఆటగాళ్లంతా రోహిత్ శర్మతో ఉన్నారు. కానీ ఇప్పుడు ఎవరూ కూడా హార్దిక్ పాండ్యాను కెప్టెన్గా పరిగణించడం లేదు. జస్ప్రీత్ బుమ్రా వంటి వరల్డ్ స్పెషలిస్ట్ పేసర్తో తొలి ఓవర్ వేయించకపోవడం ఘోర తప్పిదం. బట్లర్ సెంచరీతో ఫామ్లో ఉండగా.. జైస్వాల్ ఏ మాత్రం ఫామ్లో లేడు. ఇలాంటి పరిస్థితుల్లో అత్యుత్తమ బౌలర్కు బౌలింగ్ ఇస్తే వికెట్ తీస్తాడు. హార్దిక్ పాండ్యా తొలి ఓవర్ వేసి రెండు బౌండరీలు సమర్పించుకున్నాడు.



కొత్త బంతితో పెద్దగా స్వింగ్ కూడా చేయలేదు. దాంతో బ్యాటర్లకు సులువైంది. ఇలాంటి సిల్లీ మిస్టేక్స్ చూస్తుంటే ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్ చేరకుండానే ఇంటిదారి పడుతుందనిపిస్తోంది.'అని మనోజ్ తివారీ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 179 పరుగులు చేసింది. తెలుగు తేజం తిలక్ వర్మ(45 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్సత్తో 65) హాఫ్ సెంచరీతో రాణించగా.. యువ ప్లేయర్ నెహాల్ వదేరా(24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సత్తో 49) సత్తా చాటాడు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో సందీప్ శర్మ 5 వికెట్లతో ముంబై ఇండియన్స్ పతనాన్ని శాసించగా.. ట్రెంట్ బౌల్ట్ రెండు వికెట్లు తీసాడు. అశ్విన్, చాహల్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన రాజస్థాన్ రాయల్స్ 18.4 ఓవర్లలో వికెట్ నష్టానికి 183 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. యశస్వి జైస్వాల్(60 బంతుల్లో 9 ఫోర్లు, 7 సిక్సత్తో 104 నాటౌట్) అజేయ శతకంతో చెలరేగగా.. జోస్ బట్లర్(25 బంతుల్లో 6 ఫోర్లతో 35), సంజూ శాంసన్(28 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సత్తో 38 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో పియూష్ చావ్లాకు ఓ వికెట్ దక్కింది.

## హైదరాబాద్కు రానున్న
# యునైటెడ్ వుయ్ ప్లే



### ఏప్రిల్ 28న జరగనున్న ట్రయల్స్

హైదరాబాద్ : ప్రముఖ టైర్ల తయారీ సంస్థ అపోలో టైర్స్ తమ ప్రతిష్టాత్మక గ్రాస్రూట్ ఫుట్బాల్ ప్రోగ్రామ్ యునైటెడ్ వుయ్ ప్లే (యుడబ్ల్యుపి)ని హైదరాబాద్ నగరానికి తీసుకురాబోతున్నట్లు ఈరోజు వెల్లడించింది. ఏప్రిల్ 28న నగరంలోని స్ట్రైకింగ్స్ ఫుట్బాల్ అకాడమీలో ట్రయల్స్ జరగనున్నాయి. యునైటెడ్ వుయ్ ప్లే ప్రోగ్రాం అనేది 16 నగరాలు మరియు ఆసియా పసిఫిక్లో మిడిల్ ఈస్ట్ మరియు ఆఫ్రికా లోని ముఖ్య దేశాలలో జరుగుతున్న ఒక ప్రాథమిక స్థాయి శిక్షణ మరియు ప్రతిభాభివృద్ధి కార్యక్రమం. మాంచెస్టర్ యునైటెడ్ మద్దతు అందిస్తున్న ఈ కార్యక్రమం, దేశవ్యాప్తంగా యువ ఫుట్బాల్ ప్రతిభను ప్రోత్సహించడం తో పాటుగా ఔత్సాహిక ఫుట్బాల్ ఆటగాళ్లను ఆడటం కొనసాగించడానికి ప్రేరేపించడం మరియు ప్రపంచ శిక్షణా పద్ధతులకు వారిని పరిచయం చేయడం అనే లక్ష్యంతో వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఇటీవలనే కోల్కతాలో పూర్వ మాంచెస్టర్ యునైటెడ్ మరియు ఫ్రెంచ్ ఫుట్బాల్ ఆటగాడు లూయిస్ సాహా సమక్షంలో ప్రారంభమైన నాల్గవ ఎడిషన్, ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమాలతో చాలా పెద్దదిగా మరియు మెరుగ్గా ఉంటుందని వాగ్దానం చేసింది, ఇది భారతదేశంలోని 16 నగరాలు మరియు 25,000 మంది యువ ఫుట్బాల్ ఆటగాళ్లకు చేరువకానుంది. గత రెండు నెలలుగా, ఈ కార్యక్రమం ఇప్పటికే దేశవ్యాప్తంగా 600 కోచ్లను మాంచెస్టర్ యునైటెడ్ సాకర్ స్కూల్లతో అనుసంధానించింది, ఇక్కడ వారు మాంచెస్టర్ యునైటెడ్ పాఠ్యాంశాలు మరియు సర్టిఫికేట్లకు ప్రత్యేక శిక్షణ మరియు అవకాశాలను పొందారు.



# హార్దిక్ వద్దు..
### రోహిత్ తర్వాత సంజు శాంసన్ భారత్ కెప్టెన్

రోహిత్ శర్మ అనంతరం టీమిండియా టీ20 బాధ్యతలను సంజు శాంసన్కు అప్పగించాలని మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. అలాగే రానున్న టీ20 వరల్డ్ కప్ భారత జట్టులో వికెట్ కీపర్గా శాంసన్ స్థానం ఖరారైపోయిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్లో రాజస్థాన్ రాయల్స్ను శాంసన్ గొప్పగా నడిపిస్తున్న నేపథ్యంలో భజ్జీ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఐపీఎల్-2024 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ టాప్ గేర్లో దూసుకెళ్తోన్న విషయం తెలిసిందే. జైపూర్ వేదికగా ముంబై ఇండియన్స్తో సోమవారం జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘనంగా నెగ్గింది. ఈ సీజన్లో ఎనిమిది మ్యాచ్లు ఆడిన ఏడు విజయాలతో టేబుల్ టాప్లో కొనసాగుతోంది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. తిలక్ వర్మ (63; 45 బంతుల్లో, 54, 36), నెహాల్ వదేరా (49; 24 బంతుల్లో, 34, 46) టాప్ స్కోరర్లు. సందీప్ శర్మ అయిదు వికెట్లతో (5/18)తో చెలరేగాడు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 18.4 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. యశస్వీ జైస్వాల్ (104★; 60 బంతుల్లో, 94, 76) అజేయం శతకంతో అదరగొట్టాడు. సంజు శాంసన్ (38★; 28 బంతుల్లో, 24, 26) ఆకట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో జైస్వాల్, శాంసన్ను కొనియాడుతూ భజ్జీ ట్వీట్ చేశాడు."ఫామ్ టెంపరరీ, క్లాస్ పర్మనెంట్ అని జైస్వాల్ తన ఇన్నింగ్స్తో నిరూపించాడు. టీ20 వరల్డ్ కప్ భారత జట్టులో శాంసన్ ప్లేస్ ఖరారైనట్లే. అంతేగాక రోహిత్ తర్వాత టీమిండియా టీ20 కెప్టెన్గానూ శాంసన్ ఎదిగాడు" అని హర్భజన్ పేర్కొన్నాడు.

# యశస్వీ జైస్వాల్పై లారా ప్రశంసలు

రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ యశస్వీ జైస్వాల్పై వెస్టిండీస్ దిగ్గజ క్రికెటర్ బ్రియాన్ లారా ప్రశంసల జల్లు కురిపించాడు. ముంబై ఇండియన్స్తో జరిగిన మ్యాచ్లో జైస్వాల్ టైమింగ్ టేకింగ్ షాట్లతో పాటు గొప్ప స్ట్రైక్రేట్తో అదరగొట్టాడని లారా కొనియాడాడు. జైపూర్ వేదికగా ముంబైతో సోమవారం జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ తొమ్మిది వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసింది. తిలక్ వర్మ (63; 45 బంతుల్లో, 54, 36), నెహాల్ వదేరా (49; 24 బంతుల్లో, 34, 46) టాప్ స్కోరర్లు. సందీప్ శర్మ అయిదు వికెట్లతో (5/18)తో చెలరేగాడు. అనంతరం రాజస్థాన్ రాయల్స్ 18.4 ఓవర్లలో ఒక్క వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. యశస్వీ జైస్వాల్ (104★; 60 బంతుల్లో, 94, 76) అజేయం శతకంతో అదరగొట్టాడు. ఆఖరి వరకు నిలిచి జట్టును విజయతీరాలకు చేర్చాడు. "జైస్వాల్ ఆట చాలా అందంగా ఉంది. బంతిని గమనిస్తూ క్రికెటింగ్ షాట్లతో అలరించాడు. అతని



ఆటలో అన్నీ ఉన్నాయి. దేని గురించి ఆందోళన చెందాల్సిన పని లేదు. గొప్ప బౌలర్లను ఎదుర్కొనేప్పుడు మన సమయాన్ని తీసుకోవాలి. అతను అదే చేశాడు. జైస్వాల్లో నాకు నచ్చే విషయం అదే. జైపూర్లో మంచి స్కోరు ఛేజింగ్ చేయాలంటే నిలదొక్కుకుంటూ ఇన్నింగ్స్ క్రమంగా వుంజుకోవచ్చు. బాధ్యతలను అందుకుంటూ జైస్వాల్ పరిపక్వత ఇన్నింగ్స్ ఆడాడు. అతడు తిరిగి ఫామ్లో వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉంది" అని లారా పేర్కొన్నాడు. ముంబైపై సెంచరీ సాధించిన అనంతరం జైస్వాల్ పలు రికార్డులు బద్దలుకొట్టాడు. ఐపీఎల్ చరిత్రలో రెండు శతకాలు సాధించిన 23 ఏళ్లలోపు ఏకైక ప్లేయర్గా రికార్డులకెక్కాడు. 22 ఏళ్ల జైస్వాల్ ఈ రెండు సెంచరీలు ముంబై ఇండియన్స్పైనే సాధించడం విశేషం. 2023లోవాంఖడేలో ముంబైపై తొలి సెంచరీ బాదాడు. 124 పరుగులు చేశాడు. 21 ఏళ్ల 123 రోజుల వయసులో ఈ మూడంకెల స్కోరును అందుకున్నాడు. అనంతరం నిన్న మరో శతకాన్ని సాధించాడు. 22 ఏళ్ల 116 రోజుల వయసులో మరో శతకాన్ని బాదాడు.

## ఏడుగురు
# స్పెషలిస్ట్ బ్యాటర్లు
### తెలుగోడికి నో ఛాన్స్




ఓవైపు ఐపీఎల్ 2024 సీజన్ రసవత్తరంగా సాగుతుండగా.. మరోవైపు టీ20 ప్రపంచకప్ 2024 బరిలో నిలిచే భారత జట్టును ఎంపిక చేయడంపై బీసీసీఐ ఫోకస్ పెట్టింది. మరో వారం రోజుల్లో భారత టీ20 ప్రపంచకప్ జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ప్రపంచకప్ ఎంపిక చేసే జట్టులో ఏడుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలతో కూడా పవర్ఫుల్ బ్యాటింగ్లైనప్ను ఎంపిక చేయనుంది. టాపార్డర్లో పూర్తిగా స్పెషలిస్ట్ బ్యాటర్లనే ఆడించనుంది. డౌన్ ద ఆర్డర్ స్పెషలిస్ట్ ఫినిషర్లను తీసుకోనుంది. రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబేలను స్పెషలిస్ట్ బ్యాటర్లుగా ఎంపిక చేయనుంది. రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ ఓపెనర్లుగా పరిగణించనుండగా.. విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్లను మిడిలార్డర్ బ్యాటర్లుగా తీసుకోనున్నారు. శ్రేయస్ అయ్యర్, తిలక్ వర్మలకు మరోసారి నిరాశే ఎదురుకానుంది. వికెట్ కీపర్లుగా రిషభ్ పంత్తో పాటు సంజూ శాంసన్ ఎంపికయ్యే అవకాశాలున్నాయి. పేస్ ఆల్రౌండర్గా హార్దిక్ పాండ్యా.. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ను తీసుకునే ఛాన్స్ ఉంది.



పేసర్లుగా జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్లతో పాటు ముఖేష్ కుమార్లను ఎంపిక చేయవచ్చు. అగ్రరాజ్యం అమెరికాతో పాటు వెస్టిండీస్ వేదికగా టీ20 ప్రపంచకప్ జరగనుంది. జూన్ 1 నుంచి 18 వరకు గ్రూప్ స్టేజ్ మ్యాచ్లు జరగనున్నాయి. నాలుగు గ్రూప్లో టాప్-2లో నిలిచిన జట్లు సూపర్-8కు అర్హత సాధిస్తాయి. జూన్ 19 నుంచి 24 వరకు సూపర్ 8 మ్యాచ్లు జరగు తాయి. టాప్-4లో నిలిచిన జట్లు జూన్ 26(గయానా), 27(ట్రినిడాడ్) తేదిల్లో సెమీఫైనల్ మ్యాచ్లు ఆడుతాయి. జూన్ 29న బార్బోడస్ వేదికగా ఫైనల్ మ్యాచ్ జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్ను జూన్ 5న ఐర్లాండ్తో న్యూయార్క్ వేదికగా ఆడనుంది. పాకిస్థాన్తోనే న్యూయార్క్ వేదికగా భారత్ అమీతుమీ తేల్చుకోనుంది.

**భారత టీ20 ప్రపంచకప్ జట్టు:** రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్, యశస్వి జైస్వాల్, శివమ్ దూబే, రిషభ్ పంత్, సంజూ శాంసన్, హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్, జస్ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్.

# సన్రైజర్స్ ఎఫెక్ట్తో కొత్త రూల్
### బౌలర్లకు గుడ్ బ్యాటర్లకు బ్యాడ్ న్యూస్!




తెలుగు టీమ్ సన్రైజర్స్ హైదరాబాద్ ఎఫెక్ట్తో ఐపీఎల్లో రూల్స్ ఛేంజ్ చేసే యోచనలో బీసీసీఐ ఉన్నట్లు తెలుస్తోంది. బౌలర్లను రక్షించుకునే పనిలో పడ్డారని సమాచారం. ఈ సీజన్లో ఎస్ఆర్హెచ్ బ్యాటర్లు ఆకాశమే హద్దుగా చెలరేగుతున్న విషయం తెలిసిందే. ఆర్సీబీ 11 ఏళ్ల 262 స్కోరు రికార్డును ఈ సీజన్లో సన్రైజర్స్ ఏకంగా మూడు సార్లు బ్రేక్ చేసింది. హైదరాబాద్ టీమ్తో పాటు కోల్కతా నైట్ రైడర్స్ ఆర్సీబీ రికార్డును ఓ సారి బద్దలుకొట్టింది. ఐపీఎల్ చరిత్రలో టాప్-5 ఇన్నింగ్స్ స్కోర్ జాబితాలో నాలుగు స్కోర్లు ఈ ఏడాదే నమోదవ్వడం విశేషం. ఈ సీజన్లో 287/3 (ఎస్ఆర్హెచ్), 277/3 (ఎస్ఆర్హెచ్), 272/7 (కేకేఆర్), 266/7 (ఎస్ఆర్హెచ్) అత్యధిక స్కోర్లు నమోదయ్యాయి. అయితే భారీ స్కోర్లు నమోదవ్వడానికి ఇంపాక్ట్ సబ్స్టిట్యూట్ రూల్ కూడా ఓ కారణం. ఈ నిబంధనతో బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తున్నారు. ఫలితంగా ఊహించని స్కోర్లు నమోదవుతున్నాయి. బ్యాటు-బంతికి సమానమైన పోటీ ఉండాలనే ఉద్దేశంతో ఓ ఓవర్లో రెండు బౌన్సర్లకు అనుమతి ఇచ్చినప్పటికీ అది బౌలర్లకు ఉపశమనం ఇవ్వలేదు. దీంతో రూల్స్లో మార్పులు చేయాలనే డిమాండ్ గట్టిగా వినిపిస్తోంది. దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ సైతం బౌండరీ దూరాన్ని పెంచాలని సూచించాడు. అయితే బౌలర్లకు అనుకూలంగా నిబంధనలు తీసుకురావాలని బోర్డు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

జట్టులో ఒక్క బౌలర్కు గరిష్ఠంగా అయిదు ఓవర్లు, మిగిలిన వాళ్లకు నాలుగు ఓవర్ల పరిమితి అలానే కొనసాగించాలని యోచిస్తున్నారు. ప్రస్తుతం ప్రతి బౌలర్ నాలుగు ఓవర్లు మాత్రమే వేయగలడు. మరో ఓవర్ అదనంగా ఇస్తే.. స్టార్ బౌలర్లు ఉన్న జట్టుకు అదనపు బలం చేకూరుతుంది. ఉదాహరణకు బుమ్రా అయిదు ఓవర్లు బౌలింగ్ వేస్తే అది ముంబై ఇండియన్స్కు ఎంతో సానుకూలంగా కచ్చితంగా మారుతుంది. జట్టులో బ్యాటర్లను కట్టడి చేసే బౌలర్ కనీసం ఒకరు ఉంటారు. ఇన్నింగ్స్లో పావు వంతు బంతుల్ని వాళ్లే సంధిస్తే.. స్కోరును కట్టడి చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే అది ఫాస్ట్ బౌలర్లపై కచ్చితంగా పనిభారం పెంచుతుంది. అవిరామంగా ఆడే ఐపీఎల్లో అన్ని ఓవర్లు వేయడం ఫిట్నెస్ సమస్యకు దారితీసే అవకాశాలూ ఉంటాయి. దీని గురించి లోతుగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది.

# సీఎస్కే ప్లేఆఫ్స్ చేరాలంటే మెరుగైన రన్రేటు సాధించాలి

ఐపీఎల్-2024 సీజన్ అర్ధభాగం ముగిసింది. కొన్ని జట్లు సగం మ్యాచ్లు, మరికొన్ని జట్లు అంత కంటే ఎక్కువ మ్యాచ్లు ఆడేశాయి. దీంతో ప్లేఆఫ్స్కు చేరే టీమ్స్ గురించి దాదాపు క్లారిటీ వచ్చేసింది. గత సీజన్లలో కనీసం ఎనిమిది మ్యాచ్లు గెలిచి మెరుగైన నెట్ రనటును కలిగి ఉన్న జట్లు నాకౌట్ దశకు చేరుకున్నాయి. ఈ లెక్క ప్రకారం రాజస్థాన్ రాయల్స్ ప్లేఆఫ్స్కు దూసుకెళ్లడం ఖాయంగా అనిపిస్తోంది. ఎనిమిది మ్యాచ్లు ఆడిన రాజస్థాన్ ఏడింట్లో గెలిచి టేబుల్ టాప్లో ఉంది. కోల్కతా నైట్ రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్ జట్లు కూడా తదుపరి దశకు చేరుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇరు జట్లు చెరో అయిదు మ్యాచ్లో గెలిచి పది పాయింట్లు సాధించాయి. జోరు మీదున్న ఈ రెండు జట్లు మరో మూడు మ్యాచ్లు గెలవడం అంత కష్టమేమి కాదనిపిస్తోంది. అంతేగాక మెరుగైన రనట్ ఈ జట్లకు అదనపు బలంగా మారింది.దీంతో కోల్కతా, హైదరాబాద్ జట్లు కూడా ప్లేఆఫ్స్ చేరుకోవడం దాదాపు ఖాయమే. అయితే అసలు పోటీ నాలుగో స్థానంపై ఏర్పడింది. టాప్-4లో చెన్నై సూపర్ కింగ్స్ ఉన్నప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ కారణంగా ప్లేఆఫ్స్పై ధైర్యంగా ఉండలేని పరిస్థితి తలెత్తింది. సీఎస్కే, లక్నో, గుజరాత్ టైటాన్స్ జట్లు నాలుగింట్లో గెలిచి ఎనిమిది పాయింట్లతో వరుసగా నాలుగు, అయిదు, ఆరు స్థానాల్లో ఉన్నాయి. అయితే



చెన్నై, లక్నో ఏడు మ్యాచ్లే ఆడగా, గుజరాత్ ఎనిమిది మ్యాచ్లు ఆడాయి. దీంతో సీఎస్కేకు లక్నో, గుజరాత్ నుంచి అసలు సమస్య ఎదురుకానుందని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ముంబై ఇండియన్స్ కూడా తక్కువగా అంచనా వేయలేం. సీజన్ ఆఖర్లో ముంబై వరుస విజయాలతో ప్లేఆఫ్స్కు చేరే అవకాశాలూ ఉన్నాయి. మరోవైపు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి.



# సుందర్పై వేటు?
### సన్రైజర్స్ తుది జట్టు ఇదే

ఐపీఎల్-2024లో మరో సమరానికి సన్రైజర్స్ హైదరాబాద్ సిద్ధమైంది. సొంతమైదానంలో ఉప్పల్ వేదికగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో గురువారం తలపడనుంది. ఈ సీజన్లో విధ్వంసకర బ్యాటింగ్తో వరుసగా రికార్డులు బద్దలుకొడుతున్న ఎస్ఆర్హెచ్.. ఆర్సీబీ మ్యాచ్లో ఎలాంటి ప్రళయం సృష్టిస్తుందనే ఆసక్తి అందరిలో మొదలైంది. 11 ఏళ్ల నుంచి కాపాడుకుంటున్న ఆర్సీబీ 262 స్కోరు రికార్డును ఈ సీజన్లో సన్రైజర్స్ ఏకంగా మూడు సార్లు బ్రేక్ చేసింది. ప్రత్యర్థి ప్లేయర్లపై కనికరం చూపకుండా విరుచుకుపడుతోంది. టాప్ స్కోరర్ జట్టుగా పేరు ఉన్న ఆర్సీబీపైనే 287 పరుగుల రికార్డు స్కోరు చేసింది. బలమైన ముంబై ఇండియన్స్పై (277 రన్స్) ఎస్ఆర్హెచ్ వదిలిపెట్టలేదు. గత మ్యాచ్లో ఢిల్లీ క్యాపిటల్స్పై (266 పరుగులు) విధ్వంసం సృష్టించింది. అదే జోరు కొనసాగిస్తూ మరోసారి ఆర్సీబీని చిత్తుచేయాలని కసితో ఉంది. అయితే ఈ సీజన్లో ఇప్పటికే బెంగళూరుతో జరిగిన మ్యాచ్లో హైదరాబాద్ 25 పరుగుల తేడాతో విజయం సాధించింది. గెలిచినప్పటికీ ఇరు జట్ల మధ్య పోటీ తీవ్రంగా కొనసాగింది. 288 పరుగుల లక్ష్యంతో ఛేదనకు వచ్చిన ఆర్సీబీ 262 రికార్డు ఛేజింగ్ స్కోరు సాధించింది. ఈ నేపథ్యంలో జట్టులోని లోపాలను సరిదిద్దుకోవాలని సన్రైజర్స్ టీమ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. తుదిజట్టు కూర్పుపై ప్రధాన దృష్టి పెట్టింది. తొలుత బ్యాటింగ్ చేస్తే గత మ్యాచ్లో ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడిన వాషింగ్టన్ సుందర్పై వేటు వేయాలని భావిస్తోంది. ఈ సీజన్లో సుందర్ ఇంపాక్ట్ ప్లేయర్గానే బరిలోకి దిగుతున్నాడు. కానీ ఆశించిన ప్రదర్శన చేయలేకపోయాడు. ఢిల్లీతో జరిగిన మ్యాచ్లో రెండు ఓవర్లలోనే 46 పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో అతడి స్థానంలో జయదేవ్ ఉనద్కత్ లేదా ఉమ్రాన్ మాలిక్కు అవకాశం ఇవ్వాలని ఎస్ఆర్హెచ్ మేనేజ్మెంట్ భావిస్తోంది. ఒకవేళ హైదరాబాద్ మొదట బౌలింగ్ చేస్తే ట్రావిస్ హెడ్ ఇంపాక్ట్ ప్లేయర్గా వస్తాడు.

**తుది జట్టు ఇదే (అంచనా):** అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, ఎయిడెన్ మార్క్రమ్, హెన్రిచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, నితీశ్ రెడ్డి, షాబాజ్ అహ్మద్, ప్యాట్ కమిన్స్ (కెప్టెన్), భువనేశ్వర్ కుమార్, మయాంక్ మార్కండే, నటరాజన్ ఇంపాక్ట్ ప్లేయర్: జయదేవ్ ఉనద్కత్/ఉమ్రాన్ మాలిక్.



సూర్య
cinema@suryaa.com
హైదరాబాద్
బుధవారం
24 ఏప్రిల్ 2024


# సూర్య సినిమా



## హనుమాన్ 100డేస్ సెలబ్రేషన్స్

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా పాన్ ఇండియా బ్లాక్బస్టర్ 'హను-మాన్' 25 కేంద్రాలలో 100 రోజుల రన్ పూర్తి చేసుకుంది. మంచి సెంటర్లలో ఈ హిస్టారికల్ మైల్ స్టోన్ ని చేరుకుంది. 92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో హను-మాన్ ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచింది. ప్రైమ్షో ఎంటర్టైన్మెంట్పై కె నిరంజన్ రెడ్డి నిర్మించిన ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల మార్కును వసూలు చేసింది. ఓవర్సీస్లో 5 మిలియన్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. రీజనబుల్ టిక్కెట్ ధరలు ఉన్నప్పటికీ, హను-మాన్ అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. ఈ చిత్రం పాన్ ఇండియాగా విడుదలైంది. ఇది హిందీతో సహా అన్ని భాషలలో కమర్షియల్ హిట్గా నిలిచింది. హనుమాన్ విజయవంతంగా వందరోజుల పూర్తి చేసుకున్న సందర్భంగా చిత్ర యూనిట్ గ్రాండ్ గా సెలబ్రేషన్ నిర్వహించింది. హనుమాన్ హిస్టారిక్ 100 డేస్ సెలబ్రేషన్స్ లో దర్శకుడు ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ.. అందరికీ హనుమాన్ జయంతి శుభాకాంక్షలు. హనుమన్ యాభై రోజుల వేడుక జరిగిన సమయంలో నిర్మాత నిరంజన్ గారు మనం వంద రోజుల వేడుక కూడా చేయగలుగుతామని అన్నారు. కానీ నేను నమ్మలేదు. కాకపోతే మీరంతా దాన్ని నిజం చేశారు. ఇంద్ర, సమరసింహా రెడ్డి, నువ్వునాకు నచ్చావ్, ఖుషి, పోకిరి నాకు బాగా గుర్తున్న వంద రోజుల వేడుకలు జరుపుకున్న సినిమాలు. నేను డైరెక్టర్ అయిన తర్వాత సినిమా అంటే ఒక వీకెండ్ అయిపోయింది. అలాంటి ఈ జనరేషన్ లో వందవ రోజు కూడా థియేటర్స్ కి వచ్చి సినిమా చుస్తున్నారంటే చాలా అదృష్టంగా ఫీలౌతున్నాను. హనుమాన్ థియేటర్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే సినిమా అని మొదటి నుంచి చెప్పాం. దాన్ని నిలబెట్టుకున్నందుకు ఆనందంగా వుంది. ఈ వంద రోజుల్లో ప్రతి రోజు సినిమా తొలి రోజుకు వచ్చిన స్పందనే లభిస్తోంది. ఇంత అదృష్టాన్ని కల్పించిన హనుమంతుల వారికి, రాములవారికి రుణపడి వుంటాను. తేజ, నిరంజన్ గారు, వరు, సముద్రఖని గారు టీం అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. పీవీసియు కి అద్భుతమైన స్పందన లభిస్తోంది. ఇది చాలా కాలంగా కన్న కల. రానున్న ఇరవై ఏళ్ళు దీనిపై స్పెండ్ చేయబోతున్నాను.ఈ యూనివర్స్ లో మీరు చేసే పాత్రలు మళ్ళీ రాబోతున్నాయి. సముద్రఖని గారు విభీషుడిగా కనిపించబోతున్నారు. తేజ హను- మాన్ గా కొనసాగుతారు. కొన్ని సర్ ప్రైజ్ పాత్రలు కూడా రాబోతున్నాయి. పీవీసియు లో అన్ని పరిశ్రమల నుంచి చాలా పెద్ద స్టార్స్ కనిపించబోతున్నారు. పీవీసియు నుంచి వచ్చే సినిమాలు మీ అందరి అంచనాలు అందుకొని మిమ్మల్ని ఆనందపరుస్తాయి. తెలుగు ఆడియన్స్ గర్వపడేలా చేస్తామని నమ్మకంగా చెబుతున్నాను. జైహనుమాన్ ని బిగ్గెస్ట్ ఫిల్మ్ గా రూపొందిస్తున్నాం.

## సాయి దుర్గ తేజ్ చేతుల మీదగా పడమటి కొండల్లో ఫస్ట్ లుక్

సాయి దుర్గ తేజ్ ఎక్స్ వేదికగా పడమటి కొండల్లో ఫస్లుక్ పోస్టర్ను విడుదల చేశారు. శ్రీదేవి క్రియేషన్స్ బ్యానర్ పై విన్విత ఎంటర్టైన్మెంట్స్ సమర్పణ ద్వారా జయకృష్ణ దురుగడ్ల నిర్మాతగా ఈ పడమటి కొండల్లో చిత్ర నిర్మాణం జరిగింది. ఈ సినిమాకి దర్శకత్వం వహించిన నరేష్ పెంట, సంగీతాన్ని కూడా అందించారు. అనురోప్ కటారి హీరోగా నటిస్తున్న ఈ పడమటి కొండల్లో పోస్టర్లో తన లుక్, గెటప్ చాలా గంభీరంగా ఉన్నాయి, హీరో రౌద్ర రస హావభావాలతో రక్తం అంటిన కత్తి పట్టుకుని నడుస్తున్న పోస్ అది, పెద్ద విధ్వంసం జరిగిన ప్రదేశంలో, సినిమాలో ఫైట్ సీన్లో లుక్లా ఉంది. దర్శకుడు చిత్ర విశేషాలను తెలియజేస్తూ పడమటి కొండల్లో సినిమాతో సరి కొత్త ఎక్స్పీరియన్స్ని ప్రేక్షకులు పొందుతారని, ఈ చిత్రానికి ఒక మార్క్ ఉంటుంది అని, యాక్షన్ ఎంటర్టైనర్గా కొనసాగే ఈ చిత్రంలో వుండే ప్రేమ కథ ఎంతో ఆసక్తికరంగా వుంటుందని, సినిమా మొత్తం ఒక డిఫరెంట్ అండ్ విజువల్ ఫీస్ట్లా వుండేలా ప్రదేశంలో చిత్రీకరణ జరువుతామని, భవిష్యత్తులో మరిన్ని అప్డేట్స్తో ప్రేక్షకుల ముందుకు వస్తామని తెలిపారు.



## నాన్నా మళ్లీ రావా... పోస్టర్



హార్ట్ టచింగ్ సబ్జెక్టుతో బలమైన సెంటిమెంట్ తో మాతృదేవోభవ లాంటి మరో అరుదైన సినిమా రాబోతోంది. కమల్ క్రియేషన్స్ బ్యానర్పై నిర్దేష్ దర్శకత్వంలో, శివాజీరాజా ప్రధాన పాత్రలో నటిస్తున్న నాన్నా మళ్లీ రావా..! మూవీ పోస్టర్ తాజాగా విడుదలైంది. హైదరాబాద్ ఫిలిం చాంబర్లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీఎఫ్పీసీ సెక్రటరీ టీ. ప్రసన్నకుమార్, దర్శకనిర్మాత బాబ్జీ, నిర్మాత వై. సురేందర్ రెడ్డి, నిర్మాత నరేష్ వర్మ.. పూజా కార్యక్రమాలు నిర్వహించి నాన్నా మళ్లీ రావా..! మూవీ పోస్టర్ను లాంచ్ చేశారు. చిత్రయూనిట్కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాన పాత్రలో నటిస్తున్న శివాజీరాజా మాట్లాడుతూ.. ఇలాంటి భావోద్వేగంతో మిలితమైన సినిమాలో నటించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి సినిమాలు అరుదుగా వస్తాయని, కుటుంబ సమేతంగా చూడగలిగే ఈ సినిమా ప్రతి ఒక్కరిలో భావోద్వేగాలు నింపుతాయని అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ వెంకన్న క్యారెక్టరే నన్ను ఈ కథ రాయించినట్టు అనిపించింది. నాన్న అంటే ప్రతి ఒక్కరికి చెప్పుకోలేనంత భావోద్వేగం ఉంటుంది. థియేటర్లో ఈ సినిమా చెప్పలేనంత భావోద్వేగం ప్రేక్షకులను పట్టేస్తుందని మాత్రం కచ్చితంగా చెప్పగలను.. అని అన్నారు.

## సందీప్ కిషన్, త్రినాధ రావు నక్కిన కాంబినేషన్



ఊరు పేరు భైరవకోన' విజయాన్ని ఆస్వాదిస్తున్న హీరో సందీప్ కిషన్ తన ల్యాండ్మార్క్ 30వ చిత్రం 30 కోసం ధమాకా దర్శకుడు త్రినాధ రావు నక్కినతో చేతులు కలిపారు. ఏకే ఎంటర్టైన్మెంట్స్ , హాస్య మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.సామజవరగమన, ఊరు పేరు భైరవకోన వంటి వరుస హిట్లను అందించిన ప్రొడక్షన్ హౌస్ వారి కాంబినేషన్లో హ్యాట్రిక్ హిట్లను పూర్తి చేయబోతోంది. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని రాజేష్ దండా నిర్మిస్తుండగా, బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరించనున్నారు. ఎస్కె30 గ్రాండ్గా ప్రారంభమైయింది. ముహూర్తం వేడుకకు విజయ్ కనకమేడల కెమెరా స్విచాన్ చేయగా, దిల్ రాజు క్లాప్ కొట్టారు. అనిల్ సుంకర తొలి షాట్కి గౌరవ దర్శకత్వం వహించారు. త్రినాధరావు నక్కిన విజయవంతమైన ప్రయాణంలో భాగమైన రచయిత ప్రసన్న కుమార్ బెజవాడ ఎస్కె30కి కథ, స్క్రీన్ప్లే డైలాగ్ రైటర్గా పని చేస్తున్నారు. ఈ కొత్త సినిమా త్రినాధరావు నక్కిన, ప్రసన్నల మార్క్ ఎంటర్టైనర్గా ఉండబోతోంది. సందీప్ కిషన్ క్యారెక్టరైజేషన్ గత చిత్రాల కంటే డిఫరెంట్గా ఉంటుంది. రావురమేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లనుంది.

## మే4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఘనంగా డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి అయిన మే 4వ తేదీని డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ ను గ్రాండ్ గా జరపనున్నారు. ఈ ఈవెంట్ వివరాలను సోమవారం సాయంత్రం నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్, డైరెక్టర్స్ డే ఈవెంట్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుల సంఘం సంక్షేమ నిధికి రెబెల్ స్టార్ ప్రభాస్ 35 లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ - మే 4న దర్శకరత్న దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్స్ డేను ఘనంగా నిర్వహించబోతున్నాం. మదర్స్ డే, ఫాదర్స్ డే ఉన్నట్లే డైరెక్టర్స్ డే కూడా అంతే పేరు తెచ్చుకోవాలి. తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ కు మొత్తం దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమల్లో మంచి పేరుంది. ఇప్పటిదాకా మనం డైరెక్టర్స్ డేను ఇండోర్ లో చిన్నగా చేసుకున్నాం. ఈసారి ఎల్బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించుకోబోతున్నాం. హరీశ్ శంకర్, మారుతి, అనిల్ రావిపూడి వంటి దర్శకులు బిజీగా ఉన్నా మన అసోసియేషన్ కార్యక్రమంలో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ను విజయేంద్రప్రసాద్, హరీశ్ శంకర్ లాంఛ్ చేయగా, డైరెక్టర్స్ డే లోగోను దర్శకుడు రేలంగి నరసింహారావు ఆవిష్కరించారు.


### తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్‌కి 35 లక్షల విరాళం




చిత్ర పరిశ్రమలో ఏ మంచి కార్యక్రమం జరిగినా అందులో తానూ భాగమవుతుంటారు రెబెల్ స్టార్ ప్రభాస్. అందరి కంటే ముందుగా స్పందిస్తూ తన వంతు ఆర్థిక సహాయం అందిస్తుంటారు ప్రభాస్. మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ చేసుకుంటున్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్కు ప్రభాస్ 35 లక్షల రూపాయల విరాళం అందించారు. దర్శకుల సంఘం సంక్షేమ నిధి కోసం ఈ డబ్బును వెచ్చించనున్నారు. నిన్న తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన డైరెక్టర్స్ డే ఈవెంట్ కర్టెన్ రైజర్ కార్యక్రమంలో పాల్గొన్న దర్శకుడు మారుతి ఈ విషయాన్ని సంఘ సభ్యులకు తెలియజేశారు. 35 లక్షల రూపాయల విరాళం అందించిన ప్రభాస్‌కు డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు చప్పట్లతో తమ కృతజ్ఞతలు తెలిపారు.

## మే 10న ఎమోషనల్ థ్రిల్లర్ ఆరంభం

మోహన్ భగత్, సుప్రిత సత్యనారాయణ్, భూషణ్ కళ్యాణ్, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటిస్తున్న సినిమా ఆరంభం. ఈ సినిమాను ఏవీటీ ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్ పై అభిషేక్ వీటీ నిర్మిస్తున్నారు. అజయ్ నాగ్ వి దర్శకత్వం వహిస్తున్నారు. ఎమోషనల్ థ్రిల్లర్గా తెరకెక్కిన ఆరంభం చిత్ర రిలీజ్ డేట్ ను ఇవాళ మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను మే 10న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అనౌన్స్ మెంట్ నుంచి ఆరంభం సినిమా ప్రేక్షకుల్లో ఆసక్తి కలిగిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ తో పాటు హీరో శ్రీ విష్ణు చేతుల మీదుగా రిలీజ్ చేసిన అనగా అనగా లిరికల్ సాంగ్ కు కూడా మంచి రెస్పాన్స్ వచ్చింది. వైవిధ్యమైన కథా కథనాలతో ఓ డిఫరెంట్ మూవీ చూసిన ఎక్స్పీరియన్స్ ను ఆరంభం ప్రేక్షకులకు ఇవ్వబోతోంది. ఈ చిత్ర విజయం సినిమా యూనిట్ నమ్మకంతో ఉన్నారు.




## కూలీగా తలైవర్



జైలర్ మ్యాసీవ్ సక్సెస్ తర్వాత సూపర్ స్టార్ రజనీకాంత్ తన 'ఎల్సియు' తో వరుస బ్లాక్ బస్టర్లతో దూసుకుపోతున్న సంచలన దర్శకుడు లోకేష్ కనగరాజ్తో చేతులు కలిపారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న చిత్రం తలైవర్171 పవర్ ప్యాక్డ్ టీజర్ ద్వారా టైటిల్ రివీల్ చేశారు. ఈ చిత్రానికి 'కూలీ' అని పేరు పెట్టారు, టీజర్ సూపర్ స్టార్ రజనీకాంత్ను స్టైలిష్, యాక్షన్-ప్యాక్డ్ అవతార్లో ప్రజెంట్ చేసింది. అతను గోల్డ్ స్మగ్లర్ల డెన్ లోకి ప్రవేశిస్తాడు. బంగారు గడియారాలతో చేసిన గొలుసుతో వారిని తుక్కుగా కొడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ ముఠా బాస్ని ఫోన్ లో వార్నింగ్ ఇస్తాడు. సూపర్బార్కి ఇది లోకేష్ కనగరాజ్ మార్క్ ఇంట్రడక్షన్. కూలీ పూర్తి యాక్షన్తో నిండిపోతుందని, రజనీకాంత్ తన వింటేజ్ అవతార్లో కనిపిస్తారని టీజర్ హామీ ఇచ్చింది. అనిరుధ్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అద్భుతంగా వుంది. 2025లో సినిమాను విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

## ఏప్రిల్ 24న శ్రీ ఏడిద నాగేశ్వరరావు గారి 90వ జయంతి

ప్రపంచ సినీయవనికపై తెలుగు సినిమా ఖ్యాతిని ఇనుమడింపజేసిన గొప్ప నిర్మాణ సంస్థ పూర్ణోదయా సంస్థ. తెలుగు సినిమా వ్యాపార ధోరణి పేరుతో అదుపుతప్పి విచ్చలవిడిగా రెచ్చిపోతుంటే కాపు కాసిన ఆపద్బాంధవుడు.. ఉత్తమాభిరుచితో సినిమాకి సేవలు చేసిన గొప్ప నిర్మాత పూర్ణోదయ అధినేత శ్రీ ఏడిద నాగేశ్వరరావు. 24,ఏప్రిల్ 1934, గోదావరి జిల్లా తణుకులో జన్మించారు. నేడు ఆయన 90వ జయంతి. శంకరాభరణం ,సాగరసంగమం, స్వయంకృషి ,స్వాతిముత్యం, ఆపత్బాంధవుడు, సితార, సీతాకోకచిలుక మొ: కళాత్మక దృశ్య కావ్యాలను ప్రపంచానికి అందించిన ప్రముఖ చలనచిత్ర నిర్మాత శ్రీ ఏడిద నాగేశ్వరరావుగారి 90వ జయంతి సందర్భంగా ఆయన మనకు అందించిన ఆణి ముత్యాల్లాంటి చిత్రాల గురించి గుర్తు చేసుకుందాం. కాలేజీ రోజుల నుండి నాటక అనుభవం ఉన్నందున , ఆయన దృష్టి నటన పై పడి, మద్రాస్ రైలెక్కిన ఈయనకు నిరాశే మిగిలింది .చేసేది లేక అక్కడే స్థిరపడి చిన్నా చితకా వేషాలు వేస్తూ, డబ్బింగులు చెబుతూ, నానా కష్టాలూ పడుతూ బతుకు కొన సాగించారు . అలాంటి సమయంలో 1976 లో ఆయన మిత్రుల ప్రోత్సాహంతో సిరి సిరి మువ్వ చిత్రానికి నిర్వహణ బాధ్యతులు వహించి మంచి విజయం సాధించారు . ఆ విజయం ఇచ్చిన ఉత్సాహంతో పూర్ణోదయా ఆర్ట్ క్రియేషన్స్ సంస్థను స్థాపించి మొదటి చిత్రంగా తాయారమ్మ బంగారయ్య చిత్రాన్ని నిర్మించారు . అది మంచి విజయం సాధించింది .తదుపరి చిత్రం కళా తపస్వి కే. విశ్వనాథ్ గారి దర్శక త్వంలో శంకరాభరణం . తెలుగు చిత్ర ఖ్యాతని ఖండాంతరాలకు తీసుకు వెళ్లిన అద్భుత కావ్యం . ఈ చిత్రానికి వచ్చినంత పేరు ప్రఖ్యాతలు , బాక్సాఫీస్ కలెక్షన్స్ గాని , జాతీయ - అంతర్జాతీయ - రాష్ట్ర అవార్డులు ఏ చిత్రానికీ రాలేదంటే , అతిశయోక్తి కాదు. జాతీయ స్థాయిలో స్వర్ణ కమలం పొందిన మొట్ట మొదటి చిత్రం .





## నయన్‌కి చెక్ పెట్టేందుకు రెడీ

కోలీవుడ్‌లో తిరుగులేని క్రేజ్ తెచ్చుకున్న నయనతార ఓ పక్క కమర్షియల్ సినిమాలు చేస్తూనే లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో అదరగొట్టేస్తున్నారు. తమిళంలో స్టార్ హీరోలకు ఈక్వల్ రేంజ్ క్రేజ్ తెచ్చు కున్న హీరోయిన్‌గా నయనతార లేడీ సూపర్ స్టార్‌గా అవతరించింది. అయితే ఆఫ్టర్ మ్యారేజ్ నయన తార దూకుడు తగ్గిందని చెప్పొచ్చు. జవాన్ సినిమాతో బాలీవుడ్‌లో సూపర్ హిట్ అందుకున్న నయన తార బాలీవుడ్ నుంచి వరుస అవకాశాలు అందుకుంటుందట. అయితే సొంత భాష తమిళంలో మాత్రం నయనతారని కాదని త్రిష, కాజల్ ని తీసుకుంటున్నారని తెలుస్తుంది. కోలీవుడ్ లో కథా బలం ఉన్న పాత్రల్లో నటించాలంటే మొదట నయనతారనే ఫిక్స్ చేస్తారు. కానీ ఈమధ్య కాలంలో మారిన కాలిక్యులేషన్స్ ప్రకారం నయనతారని పక్కన పెట్టి త్రిషకు అవకాశాలు ఇస్తునారు. మణిరత్నంతో పి.ఎస్ 1, 2 సినిమాలతో పాటుగా విజయ్ లియో సినిమాలతో త్రిష సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. ఈ సినిమాలతో త్రిష ఇప్పుడు కోలీవుడ్ లో సూపర్ ఫాం కొనసాగిస్తుంది. అయితే నయనతారని త్రిష క్రాస్ చేసి భారీ రెమ్యునరేషన్ అందుకుంటుండగా ఆమె ఆఫర్లను త్రిషతో పాటు కాజల్ కూడా దక్కించుకుందని టాక్. ఆఫ్టర్ మ్యారేజ్ కాజల్ కూడా కొద్దిపాటి గ్యాప్ ఇవ్వగా కెరీర్ మళ్లీ స్ట్రాంగ్ చేసుకోవాలని చూస్తుంది కాజల్. ఈ ట్రెండ్లో అమ్మడు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో ఆడియన్స్‌ను అలరించాలని చూస్తుంది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044